# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | గురువారం, | పేజీలు: 8
సంపుటి: 2 సంచిక: 244 | జూలై 04, 2024 | వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI




## పరిపాలనను గాలికి వదిలేశారు

- ప్రతీకారం, పగ మీద దృష్టి పెట్టారు
- కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్‌రావు ఫైర్
- ఏడు నెలల నుంచి పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు లేవు
- నిధులు లేక గ్రామపంచాయతీలు ఆగమాగం అవుతున్నాయి
- స్కూళ్లల్లో మిడ్ డే మీల్స్ కార్మికులకు జీతాలు లేవు
- రైతుబంధుకు దిక్కు లేదు..

# రంగంలోకి కేసీఆర్

- కేడర్‌ను కాపాడుకునేందుకు గులాబీ బాస్ భారీ స్కెచ్
- పార్టీ ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలను ఫామ్ హౌస్‌కు వారితో వరుస భేటీలు
- పార్టీ మారొద్దని, భవిష్యత్ మనదేనని భరోసా కల్పించడంతో పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీలు
- అయితే, కేసీఆర్ బుజ్జగించినప్పటికీ ఆయన ముందు సరేనని.. తర్వాత కొందరు పార్టీ మారుతున్నారు.
- ఎమ్మెల్యేలు, ఇతర కీలక నేతలతో భేటీలు ముగియడంతో సెకండ్ కేడర్‌ను ఎంకరేజ్ చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం



హైదరాబాద్

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి నేపథ్యంలో బీఆర్ఎస్ కోటకు బీటలు వారుతున్నాయి. పవర్ కోల్పోవడంతో ఒక్కరొక్కరుగా గులాబీ ఎమ్మెల్యేలు పార్టీ మారుతున్నారు. ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు, మరి కొందరు కీలక నేతలు పార్టీ ఛేంజ్ అయ్యారు. బీఆర్ఎస్‌లో వలసల ప్రవాహం మొదలు కావడంతో అడ్డుకట్ట వేసేందుకు అధినేత కేసీఆర్ రంగంలోకి దిగారు. ఈ మేరకు పార్టీ ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలను ఫామ్ హౌస్‌కు వారితో వరుస భేటీలు నిర్వహించారు. పార్టీ మారొద్దని, భవిష్యత్ మనదేనని భరోసా కల్పించడంతో పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీలు ఇస్తున్నారు. అయితే, కేసీఆర్ బుజ్జగించినప్పటికీ ఆయన ముందు సరేనని.. తర్వాత కొందరు పార్టీ మారుతున్నారు. ఇటీవల పార్టీ మారిన ఎమ్మెల్యేలు కొందరు ఇదే రీతిలో వ్యవహరించారు.దీంతో గులాబీ బాస్ స్ట్రాటజీ మార్చారు. ఎమ్మెల్యేలు, ఇతర కీలక నేతలతో భేటీలు ముగియడంతో సెకండ్ కేడర్‌ను ఎంకరేజ్ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేలు

# జాబ్ కాలెండర్‌పై కసరత్తు!

- ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు శుభవార్త
- రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని సర్కార్ నిర్ణయం
- రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించటంతో
- వార్షిక జాజ్ కేలండర్ తయారీ పనిలో బిజీబిజీగా పబ్లిక్ సర్వీస్ కమిషన్
- ఇప్పటికే పలు నోటిఫికేషన్లు విడుదల కాగా, మంగళవారం ఆర్టీసీలోని 3035 పోస్టులకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది.




హైదరాబాద్

ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు శుభవార్త. రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించటంతో వార్షిక జాజ్ కేలండర్ తయారీ పనిలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ బిజీబిజీగా ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల వేళ.. నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే పలు నోటిఫికేషన్లు విడుదల కాగా, మంగళవారం ఆర్టీసీలోని 3035 పోస్టులకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. దీనికి కొనసాగింపుగా ఆగస్టులో మరో 6000 ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం పచ్చజెండా ఊపనుంది. గతంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన జాబ్ క్యాలెండర్‌తో పాటు గ్రూప్ 2, 3



## జార్ఖండ్ సీఎంగా హేమంత్ సోరెన్ మళ్లీ పగ్గాలు?

- హేమంత్ సోరెన్ తిరిగి సీఎం పగ్గాలు చేపట్టనున్నట్టు ఆ పార్టీ వర్గాల సమాచారం
- ల్యాండ్ స్కామ్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో అరెస్టయిన హేమంత్ సోరెన్‌కు జార్ఖాండ్ హైకోర్టు బెయిలు మంజూరు
- అరెస్టుకు ముందు జనవరి 31న ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.
- హేమంత్ సోరెన్‌ను జేఎంఎం లెజిస్లేచర్ పార్టీ నేతగా ఎన్నుకోవాలని ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది

# గురుశిష్యులు కాదని.. సహచరులు మాత్రమే

- చంద్రబాబు, రేవంత్ బంధంపై డిప్యూటీ సీఎం భట్టి కీలక వ్యాఖ్యలు
- చంద్రబాబు, రేవంత్ గురుశిష్యులు అనే వారివి అవగాహనలే
- ఏడు మండలాలు పోవడానికి కారణం బీఆర్ఎస్, బీజేపీనే
- ఏడు మండలాల కోసం బీఆర్ఎస్ దీక్ష చేయాలని డిమాండ్
- విభజన చట్టంలో ఏడు మండలాల ప్రస్తావన లేదు
- పీసీసీ నూతన చీఫ్ విషయంలో కసరత్తు కొనసాగుతుంది



హైదరాబాద్

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీపై సర్వాత్ర ఆసక్తి నెలకొంది. ఈనెల 6వ తేదీన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశం కానున్నారు. అయితే గురుశిష్యులు భేటీ కాబోతున్నారంటూ సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి గురుశిష్యులు కాదని.. సహచరులని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని రేవంత్ చాలా సార్లు చెప్పారన్నారు. చంద్రబాబు ఏపీ సీఎం, రేవంత్ తెలంగాణ సీఎం అని తేల్చిచెప్పారు. చంద్రబాబు, రేవంత్ గురుశిష్యులు అనే వారివి అవగాహనలేని మాటలని కొట్టిపారేశారు. పదేండ్ల పెండింగ్ సమస్యలను ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చిస్తారని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఏడు మండలాలు పోవడానికి

- మంత్రివర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్షుడి ఎంపిక, చేరికలు తదితర అంశాలపై సీఎం పార్టీ పెద్దలతో చర్చ
- మంత్రి విస్తరణతో పాటు కేబినెట్ ప్రక్షాళనకు పార్టీ అధిష్ఠానం అమోదం కోసం హస్తినకు సీఎం
- ప్రస్తుత కేబినెట్ స్వరూపం, సామాజిక సమీకరణాల నేపథ్యంలో అవసరమైన మార్పులు తదితర అంశాల ప్రస్తవన
- ఇప్పటికే మంత్రి పదవుల కోసం పీసీసీ ఖరారు

# కొందరికే అవకాశం!



**కేబినెట్ విస్తరణ**

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హస్తిన పర్యటన చేపట్టారు. మంగళవారం రాత్రి హైదరాబాద్ నుంచి బయలుదేరిన ముఖ్యమంత్రి నేడు పార్టీ అధిష్ఠానంతో భేటీ కానున్నారు. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్షుడి ఎంపిక, చేరికలు తదితర అంశాలపై సీఎం పార్టీ పెద్దలతో చర్చించనున్నారు. మంత్రి విస్తరణతో బాటు కేబినెట్ ప్రక్షాళనకు పార్టీ అధిష్ఠానం చేత ఆమోదముద్ర వేయించుకునేందుకే సీఎం హస్తినకు రావటంతో నేటి ముఖ్యమంత్రి హస్తిన పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి కేబినెట్ విస్తరణ గురించి ప్రధానంగా చర్చించనున్నారు. ప్రస్తుత కేబినెట్ స్వరూపం, సామాజిక సమీకరణాల నేపథ్యంలో అవసరమైన మార్పులు తదితర అంశాలను ప్రస్తావించి, ఇప్పటికే మంత్రి పదవుల కోసం పీసీసీ ఖరారు చేసిన 8 మంది సభ్యుల నేపథ్యాలను

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి..



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 3: కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల కేంద్ర చివరిలో సోమవారం పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేసి 8 మందిని అరెస్టు చేసినట్లు దేవునిపల్లి ఎస్సై రాజు తెలిపారు పక్క సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేశారు వారి వద్ద నుంచి రూ, 12, 730 నగదు 7, సెల్ ఫోన్లు 5,బైకులను స్వాధీనం చేసుకున్నట్లు దేవునిపల్లి ఎస్సై రాజు తెలిపారు

## ఎంపీటీసీ నిధులతో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనులనుఎంపీటీసీ బట్ట లత రమేష్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 3: ఎంపీటీసీ నిధులతో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనులను అక్కాపూర్ గ్రామంలో ఎస్సీ కాలనీ దుబ్బా మీద సెంట్రల్ లైటును మరియు బీసీ కాలని ముదిరాజ్ సంఘం లో బోర్ మోటార్ ను ఎంపీటీసీ బట్ట లత రమేష్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల బాలచంద్రం మాజీ సర్పంచ్ గడ్డం మమత బాబు ఉ పసర్పంచ్ ఎల్లయ్య మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాజీ (ఎస్ ఎం సి) చెర్మలు దేవాచారి గడ్డం మధు గ్రామ నాయకులు నిరటి శ్రీనివాస్ బట్ట ఎల్లయ్య గుండెల్లి శ్రీనివాస్ నిరటి రవి దొంతర బోయిన నరసింహులు నగారం లక్ష్మిపతి సీతారాములు తదితరులు ఇట్టి కార్యక్రమం లో పాల్గొన్నారు.

## చెట్లు మానవుని జీవన విధానానికి అవసరం



తెలంగాణ కెరటం, జూలై 03, మందమర్రి: మందమర్రి మండలం అందుగులపేట్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ట తీసుకున్న వన మహోత్సవం మందమర్రి ఎంపీడీవో రాజేశ్వర్, మందమర్రి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కదారి జీవన్ కుమార్, గ్రామ కార్యదర్శి గోపతి నరేష్, మొక్కలు నాటడం జరిగిందని, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ విధిగా మొక్కలు నాటాలని మొక్కల ద్వారా మనుషులకు ఆక్సిజన్ అందుతుందని, ఎండ వేడి తగ్గుతుందని మొక్కల వల్ల సకాలంలో వర్షాలు పడతాయని చెట్ల వల్ల మానవునికి జీవన విధానానికి అవసరమని.. ఈనాటి వాతావరణ మార్పులు వలన మొక్కలు పెంచడం అవసరమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ ఆఫీసర్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేందర్, స్కూల్ టీచర్లు సమైక్య వివోలు, ఏఎన్ఎం, స్కూలు పిల్లలు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన వనపర్తి ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి పట్టణంలో 23వ వార్డుకు చెందిన బక్కమ్మ ఈరోజు మరణించడం జరిగింది స్థానిక కౌన్సిలర్ భువనేశ్వరి శ్యామ్ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయచందర్ కౌన్సిలర్స్ లక్ష్మీ రవి యాదవ్ నక్క రాములు, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, కురుమూర్తి పెంటయ్య, మన్యం, నరసింహ ,అందరు కలిసి మరణించిన బక్కమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది

# మాదిగ అమరవీరుల త్యాగం మరువలేనిది

**- మాదిగ అమరవీరుల ఆశయాలని కొనసాగిస్తాం**
**- ఏబిసిడి వర్గీకరణ కోసం అమరులైన అమరవీరులకు జోహార్లు**
**- మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటేపాగ హుస్సేన్**



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: 30 సంవత్సరాల ఏబిసిడి వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరులకు జోహార్లు తెలియజేసుకుంటూ ముందుగా వాళ్ల కుటుంబాలకు అండగా ఉండాలని మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటేపాగ హుసేన్ పిలుపునిచ్చారు బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఎమ్మార్పీఎస్ పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరుల సంస్మరణ సభ కరపత్రాలను విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ పోరాటంలో ఏ బి సి డి ల వర్గీకరణ కొరకు ఎంతోమంది అమర వీరులు తమ కుటుంబాలను తమ జీవితాలను లెక్కచేయకుండా ఏబిసిడి వర్గీకరణ అయితే నా జాతి బాగుపడుతుందని వీరు త్యాగం చేసి అమరులయ్యారు

ప్రకాశం జిల్లా ఈదుముడు గ్రామంలో 1994 ....లో 20 మంది యువకులతో మొదలైన ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఒక మాదిగలకే కాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలకు అన్యాయం జరిగితే పోరాడిన సంగతి మనందరికీ తెలుసు పాలకులకు ఎన్నికలు వచ్చినప్పుడు ఎమ్మార్పీఎస్ ను ఒక యంత్రాంగంగా వాడుకొని ఓట్లు వేయించుకొని మాదిగలను బానిసలుగా చూస్తున్నారే తప్ప వాళ్లకి చిత్తశుద్ధి ఉంటే బిజెపి ప్రభుత్వం ఎస్సీల ఏబిసిడిలు వర్గీకరణ అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజుల్లో చేస్తామని చెప్పి ప్రగల్భాలు పలికి మూడోసారి అధికారంలోకి వచ్చిన వర్గీకరణ విషయం ఇంతవరకు మర్చిపోయారు కావున జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 సంవత్సరాలు నిండిన సందర్భంలో ఏ బి సి డి ల వర్గీకరణ కోసం అమరులైన అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ మీ త్యాగాలు వృధా కావు అనే పద్ధతిలో హైదరాబాదులో లోయర్ ట్యాంక్ బండ్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు సభ నిర్వహించడం జరుగుతున్నది కావున ఏబిసిడిలో వర్గీకరణను మద్దతు ఇచ్చే ప్రతి జర్నలిస్టు అదేవిధంగా ప్రతి మేధావి అందరు కూడా ఈ సమావేశానికి వచ్చి విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నాము ఇట్టి కార్యక్రమంలో ప్రజా వాగ్గేయ కారుడు రాజారాం ప్రకాష్... గంధం నాగరాజ్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ మాదిగ ఉద్యోగస్తుల సంఘం జాతీయ నాయకులుగ ద్వాల కృష్ణయ్య మాజీ జెడ్పిటిసి .. కొమ్ము వెంకటస్వామి కుమార్ రాములు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు

## పిట్లం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సైబర్ క్రైమ్స్ పై అవగాహన



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి: కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో బుధవారం నాడు పిట్లం ఎస్సై నిరెష్ ఆదేశానుసారం సైబర్ జాగృతి దివాస్ పురస్కరించుకొని సైబర్ క్రైమ్స్ పై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు పిట్లం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సాయ గౌడ్ తెలిపారు. తమ వాట్సాప్ గ్రూపులకు గుర్తు తెలియ గుర్తుతెలియని వ్యక్తులు పంపిన లింకులను ఓపెన్ చేయవద్దని, వాట్సప్ గ్రూపులలో బ్యాంకు రివార్డుల పేరుతో వస్తున్న లింకులను ఓపెన్ చేయవద్దని ఆయన అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు తమకు ఫోన్ కాల్ చేసి లాటరీలో మీరు డబ్బులు గెలుపొందారని, మీ యొక్క బ్యాంక్ అకౌంట్ నెంబర్ ను, జిమెయిల్ ఐడి ని అడిగినచో పంపవద్దని ఆయన ప్రజలను కోరారు. అనుమానాస్పదంగా గ్రామాలలో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తుంటే పిట్లం పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రవి చంద్ర గౌడ్, మహేష్ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల మోత భరించేది ఎలా??

**- పాఠశాలల్లోని పాఠ్యపుస్తకాలు అధిక ధరలకు విక్రయాలు**






తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: ఇంగ్లీషు మీడియంపై మోజు, కార్పొరేటు స్కూళ్లపై వ్యామోహంతో ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు. ఖర్చు ఎంతైనా పర్లేదు... తమ బిడ్డల భవిష్యత్ బాగుండాలని ఆరాటపడుతున్నారు. నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రవేట్ స్కూల్లో దందాలు, మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతుంది, విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్ని కష్టాలు భరించైనా సరే.... యాజమాన్యాలు నిర్ణయించిన ఫీజులను చెల్లిస్తున్నారు. ఇక ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాల సంగతి చూస్తే.... నిర్ణయించిన ఫీజు కంటే ఒక్క రూపాయి కూడా తక్కువ తీసుకునే పరిస్థితి ఉండదు. తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి ఫీజులు వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా పాఠశాల ఆవరణంలోనూ సమీపంలోనూ పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్నారు, ప్రతి ఏడాది కూడా ఫీజులు పెంచుతూ... రకరకాల కారణాలు చెబుతున్నారు. ఫీజులు మాత్రమే కాకుండా... పుస్తకాలతో పాటు స్టేషనరీ అంటూ మరో రూపంలో కూడా దండుకునే పనిలో ఉంటున్నారు. మరోవైపు ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు, నిబంధనలు తీసుకొచ్చినప్పటికీ.... వీరి దూకుడుకు కళ్లెం వేయలేని పరిస్థితులు కనిపిస్తున్నాయి. విద్యార్థుల నుంచి వేలకు వేల రూపాయలను ఫీజులుగా తీసుకుంటున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు మౌలిక వసతుల కల్పన విషయంలో మాత్రం ఏం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. బిల్డింగ్ నిర్వహణ నుంచి టీచర్ల జీతాల వరకు ఏ విషయం తీసుకున్నా.... లోపాల పుట్ట బయటపడే పరిస్థితులు ఉన్నాయి. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరం. వాటితోనే మానసికోల్లాసం కలుగుతుందని, దేహధారుఢ్యం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నప్పటికీ పెడచెవిన పెట్టేస్తున్నారు. ఎక్కువ సమయం స్కూల్ లోనే గడిపేస్తూ పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు.

ఎంతసేపు చదువే ముఖ్యం అన్నట్లు... పాఠశాలలు వ్యవహరిస్తున్న తీరు ఉటోంది. క్రీడా వసతులు లేక పలు రకాల ఆటలపై మక్కువ ఉండే విద్యార్థులు కూడా వెనకడుగు వేసే పరిస్థితులు ఉంటున్నాయి. ఓవైపు డొనేషన్లు. మరోవైపు ఫీజులు వసూలు చేసుకుంటూనే అందులో పని చేసే టీచర్లకు మాత్రం అంతంతే అన్నట్లు జీతాలను చెల్లిస్తున్నారు. బీఈడీ, పీజీలు చేసి నైపుణ్యం ఉన్న టీచర్లకు కూడా తక్కువ జీతాలే ఇస్తున్నారు. కొన్ని ప్రైమరీ స్కూళ్లలో 5 నుంచి 15 వేల జీతంతోనే పలువురు టీచర్లు పని చేస్తున్నారు. కొన్ని కార్పొరేట్ స్కూళ్లలో పని చేసే టీచర్లకు మాత్రం రూ.30 వేలకు జీతం ఇస్తున్న పరిస్థితులు ఉన్నాయి. సంబంధిత అధికారులు ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## కొత్త చట్టాలైన ,భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత , భారతీయ సాక్ష్యా అధినియం-2023 పుస్తకాల పంపిణీ.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 3: మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ బాలస్వామి జిల్లా సిబ్బందికి కొత్త చట్టాలైన (1) భారతీయ న్యాయ సంహిత, (2) భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (3) భారతీయ సాక్ష్యా అధినియం-2023 పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్.బాలస్వామి మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి ఐపిసి, సిఆర్పిసి ఐఈఏ చట్టాలను కాలానికి అనుగుణంగా మార్పుచేసి కొన్ని చట్టాలను సవరణ చేసిన సంగతి అందరికీ తెలిసిందేనని ఈ సందర్భంగా జిల్లాలోని పోలీస్ అధికారులకు నూతన చట్టాలపై అవగాహన కల్పించే విదంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఈ కొత్త చట్టాలైన (1) భారతీయ న్యాయ సంహిత, (2) భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (3) భారతీయ సాక్ష్యా అధినియం-2023 పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది. కొత్త చట్టాల గురించి ప్రతి ఒక్క పోలీస్ అధికారి, సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఇందులో భాగంగా పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది. కొత్త చట్టాలైన (1) భారతీయ న్యాయ సంహిత, (2) భారతీయ నాగరిక్ సురక్ష సంహిత మరియు (3) భారతీయ సాక్ష్యా అధినియం-2023. వీటిపై పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే సమర్ధవంతంగా విధులు నిర్వహించగలం అని, కొత్త చట్టాలపై అవగాహణ రావాలంటే నేర్చుకోవాలనే తపన మనలో ఉన్నప్పుడే సాధ్యం అవుతుందని ఎస్పీ వివరించారు.

# పట్టణ సమస్యలు,ప్రజా సమస్యలు అభివృద్ధి ని గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక నాయకులు

**- ప్రజలందరూ గమనిస్తున్నారు.**
**- పట్టణ అభివృద్ధి మీద దృష్టి పెట్టాలి.**
**- మున్సిపాలిటీ కి ప్రత్యేక నిధులు.**
**- తీసుకువచ్చే ప్రయత్నం చేయాలి కాంగ్రెస్ నాయకులు.**



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూలై 3: కాంగ్రెస్ పార్టీ నాయకులు వాళ్ళ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం, వ్యాపారాల కోసం మాత్రమే మాట్లాడుతుంద్రు. ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 7 నెలలు కావస్తున్న ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీ లను పూర్తి స్థాయిలో అమలు చేయలేదు. ఇచ్చిన హామీల కోసం పేద , మధ్యతరగతి ప్రజలు రుణమాఫీ, ఉద్యోగాలు,/ పెన్షన్ లు, సొంత ఇల్లు, వంటి పథకాల ను అమలు కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. నాణ్యమైన విద్య, వైద్యం అందక సరైన మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గడిచిన 10 ఏళ్లలో టిఆర్ఎస్ నాయకులు మున్సిపాలిటీ లో ఏ ఒక్క చిన్న పని కూడా చేయలేదు. స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల అసమర్థత, నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రాంతం అభివృద్ధి శూన్యంగా అయింది. మున్సిపాలిటీ లో ఇంటి పన్నులు అడ్డగోలుగా పెంచటం వలన పేద, మధ్యతరగతి ప్రజలు కు ఆర్థికంగా చాలా భారం పడుతుంది.గతంలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇంటి పన్నుల నమోదు లో అవకతవకల ను సరి చేసి ఇంటి పన్నులు తగ్గించేందుకు ఎమ్మెల్యే రోహిత్ రావు,కలక్టర్ చొరవ తీసుకుంటే పేద మధ్యతరగతి ప్రజల కు న్యాయం జరుగుతుందని భారతీయ జనతా పార్టీ తరపున కోరుతున్నాము.

## విమానం తరహాలో సరికొత్త బస్సులు!

కాలుష్యాన్ని అధిగమించేందుకు విమానం తరహాలో 132 సీట్ల బస్సును ప్రవేశపెట్టనున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. నాగ్‌పూర్‌లో ఇప్పటికే పైలట్ ప్రాజెక్టును చేపట్టామని వెల్లడించారు. మూడు బస్సులను కలిపి ఒకే ట్రాలీ బస్సును ఏర్పాటు చేస్తారు. ఈ బస్సు 40 సెకన్ల ఛార్జింగ్‌లో 40 కిలోమీటర్లు ప్రయాణించగలదు. విమానంలో లాగా సీటింగ్, ఏసీ, ఆహారం మరియు పానీయాలు ఉన్నాయి. వీటిని అందించడానికి 'బస్ హోస్టెస్'లు ఉన్నారు.

## కాంగ్రెస్ ఎంపీటీసీ నాగులకు ఘన సన్మానం

**- ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఎంపీపీ కార్యాలయంలో జరిగింది.**



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 3: మెదక్ జిల్లా రామాయంపేట మండలం లక్ష్మాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ సభ్యుడు మల్లన్న గారి నాగులు ను టి పి సి సి కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు, టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్, రమేష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నేతలు నాగులను ఘనంగా సన్మానించారు. నేటితో ఎంపీటీసీల పదవీకాలం పూర్తవుతున్న నేపథ్యంలో ఎంపీడీవో కార్యాలయంలో ఆయనను ఘనంగా సన్మానించారు. గత ప్రభుత్వంలో ప్రతిపక్షంలో ఉండి అధికారులతో నాగులు చేయించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంజనీర్ కుమార్, లంబాడి హక్కుల పోరాట నాయకుడు సురేష్ నాయక్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 6వేల రూపాయల పెన్షన్ అమలు చేయాలి.

**- వికలాంగుల హక్కుల జాతీయ వేదిక.**



తెలంగాణ కెరటం నాగర్కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 3): నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని బుధవారం వారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో ముట్టడించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కోట్ల గౌతమ్, ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్ మాట్లాడుతూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు 6వేల రూపాయల పెన్షన్ అందిస్తామని, పురుష వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, 2016 వికలాంగుల రక్షణ చట్టం అమలుకు చర్యలు తీసుకుంటామని, వికలాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 7 నెలలు గడిచినా ఇప్పటివరకు అమలు చేయలేదని అన్నారు. ఈ హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 2011 నుంచి వికలాంగులకు కేవలం 300 పెన్షన్ ఇస్తుందని పెరిగిన ధరలకు అది ఏమాత్రం సరిపోదని, వికలాంగుల పెన్షన్ కేంద్ర ప్రభుత్వం 3000 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగుల కల్యాణ లక్ష్మి ప్రోత్సాహకాలు సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. నాగర్ కర్నూలు జిల్లాలో వికలాంగుల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగుల విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం వెంటనే ఏర్పాటు చేయాలని రెండు సంవత్సరాలుగా ఈ కమిటీ సమావేశం జరగలేదని అన్నారు. ఈ సమస్యలపై కలెక్టర్ కార్యాలయం అధికారి చంద్రశేఖర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ, వికలాంగులు లేవనెత్తిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, ఆంజనేయులు, లింగం గౌడ్, మహేష్, శ్రీకాంత్, ఆనంద్, బంగారయ్య, అలివేలు, చంద్రయ్య వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు కోట్ల గౌతమ్, ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్ పాల్గొన్నారు.

## ఈ నెల 4వ తేదీ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో తెలంగాణ విద్యాసంస్థల బంద్.

**- ఎన్ ఎస్ యు ఐ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు లడ్డు యాదవ్.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి(జులై 3): నీట్ పరీక్షలో జరిగిన అవకతవకల పై భారతదేశ వ్యాప్తంగా విద్యార్థి, యువజన తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్యుఐ అధ్యక్షులు వెంకట్ బల్మూరి అన్న ఆదేశాల మేరకు ఈ నెల 4వ తేదీ భారత్ బంద్ కి అన్ని పక్షాలు కలిసి పిలుపునిచ్చాయని అచ్చంపేట నియోజకవర్గంలో అన్ని మండల కేంద్రాల్లో భారత్ బంద్ నిర్వహించి విజయవంతం చేయగలరని నియోజకవర్గంలోని అన్ని మండలాల మండల అధ్యక్షులకు బుధవారం ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో మండల కేంద్రాల్లో ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు యాజమాన్యం ఈ బంద్ కు సహకరించి విజయవంతం చేయాలని అనుకోరారు. విద్యా సంస్థలు అన్ని కేజీ టు పీజీ వరకు సహకరించాలని కోరారు. నీట్ పరీక్ష రాసిన 24 లక్షల మంది తరుపున నిలబడి పోరాటం చేద్దాం. అని పిలుపునిచ్చారు. ఈ బంద్ లో విద్యార్థినీ విద్యార్థులు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## హిందూ సమాజానికి రాహుల్ గాంధీ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**- బిజెపి పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,03 : పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హిందువులకు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని కోరుట్ల బిజెపి పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ హిందువులు అంటే హింసావాదులని, హింసను ప్రేరేపిస్తారని, అసత్యాలు మాట్లాడుతారని రాహుల్ గాంధీ మతిభ్రమించి మాట్లాడిన మాటలను యావత్ హిందూ సమాజం సహించబోదని అన్నారు. ఇందుకు తగిన గుణపాఠం హిందువులు వారికి తిరిగి చూపిస్తారని అన్నారు. రాహుల్ గాంధీ అన్న మాటలను వెనక్కి తీసుకొని, హిందువులందరికి భేషరతుగా పార్లమెంట్ లో క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు

## పల్లె దావకాన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 3): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం బొమ్మణపల్లి చందాపూర్ గ్రామాలలో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ లాల్ తో కలిసి పల్లె దావకానను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ వినియోగించుకోవాలని పల్లె దావకాన సేవలు గ్రామస్తులందరు వినియోగించుకోవాలని బీపీ షుగర్ పేషంట్స్ కి చెకింగ్ చేసి నెలకు సరిపడా మందులు ఇక్కడే ఫ్రీగా సప్లై చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి తో పాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జూలై 3: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రం లోని రైతు వేదిక భవనంలో మోర్తాడ్ మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కళ్యాణ్ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మోర్తాడ్ మండలంలో సుమారు 45 నుండి 49 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మోర్తాడ్ మండల ఎంపీపీ శివ లింగుశ్రీనివాస్, మోర్తాడ్ మండల తహసిల్దార్ సత్యనారాయణ, మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, మోర్తాడ్ గ్రామ పార్టీ అధ్యక్షులు పుప్పాల అశోక్, మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్, ఉప సర్పంచ్ చొక్కాయి గంగారెడ్డి, ఎంపీటీసీ రాజ్ పాల్, మాజీ ఎంపీపీ గిర్మాజి గంగాధర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిర్మాజీ గోపి, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యవర్గ నాయకులు, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మహిళా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే రాష్ట్రాన్ని గత సీఎం అధోగతి పాలు చేసినప్పటికీ, కాంగ్రెస్ సీ.ఎం. రేవంత్ రెడ్డి పథకాలను మాత్రం అనతి కాలంలోనే లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తిరుమల, ఏ.వో. లావణ్య ఏపీఎం ప్రమీల, ఐ సి డి ఎస్ మండల సూపర్వైజర్ ఉషారాణి, డిప్యూటీ తహసిల్దార్ సుజాత, ఏపిఎం, కాంగ్రెస్ నాయకులు ప్రముఖ న్యాయవాది ప్రవీణ్, పాలెం కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, వార్డు సభ్యులు జానకి రాములు, బ్రహ్మయ్య, మునీర్, మోర్తాడ్ మైనార్టీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి నజీర్, ఎండి నవీద్, ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షులుహర్షద్, దళిత నాయకులు డిసిసిబి డైరెక్టర్ మోత్కు భూమాన్న, సందీప్, మండల కిసాన్ కేత్ కాంగ్రెస్అధ్యక్షులు భూత్ పురం మైపాల్, రొక్క మురళి, తీగల సంతోష్, సుధీర్, కాంగ్రెస్ యువజన సంఘాల అధ్యక్షులు తిమ్మాపూర్ రాజశేఖర్ రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చి రొట్టె పైరైనజీలుగాతో భూసారం పెరుగుతుంది

**- రైతులకు జీలుగా, పచ్చి రొట్టె, జనుము విత్తనాలను ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తుంది**



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 3: నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామంలో పచ్చి రొట్టె పైరు పై, వరి సాగుపై బాల్కొండ మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ.వో. మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు సాగు చేస్తున్న పలు పంటలను, సాగు విధానాన్ని పరిశీలించి, పంటలు సాగు చేసే రైతులతో ప్రత్యేక సమావేశం వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జీలుగా, పచ్చి రొట్టె, జనుము విత్తనాలను రైతులకు సబ్సిడీ కింద అందిస్తుందని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పచ్చి రొట్టె పై రైనా , జీలుగా వల్ల కలిగే లాభాలను రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. వరిసాగు చేసే రైతులు పొలాల్లో పచ్చి రొట్టె పైరును సాగు చేసుకోవాలని, జిలువ వల్ల గాలిలో నత్రజని, వేర్లర్ల లో స్తిరికరించడం ద్వారా భూమిలో నత్రజని లభ్యం అవుతుందన్నారు. దీంతో రసాయన ఎరువుల 30% ఆద జరుగుతుందన్నారు. ఒక ఎకరం భూమిలో పచ్చి రొట్టె పైరైన , జీలుగా ను భూమిలో తొక్కించడం వల్ల 40 నుంచి 60 టన్నుల సేంద్రియ పదార్థం భూమికి దీంతో సూక్ష్మంగా జీవులు పెరిగి, అధిక దిగుబడులు రైతులు అధిక శాతం సాధించవచ్చన్నారు. రైతులు వేసా అధికారుల స్థలాలు సూచనలు పాటిస్తూ పంటలు సాగు చేయాలని, రైతులకు తక్కువ పెట్టుబడి అధిక దిగుబడులు పొందవచ్చు అని బాల్కొండ వ్యవసాయ శాఖ అధికారి మహేందర్ రెడ్డి రైతులకు వివరించారు. ఈ రైతుల సమావేశంలో ఏ.ఈ.ఓ .నిహారిక. రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మొలచింతలపల్లి గ్రామాన్ని సందర్శించి,

**- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ ,**

**- మొలచింతలపల్లి గ్రామంలోని భ్రమరాంబ కాలనీ లో చెంచు సమస్యలపై చెంచులతో చర్చించిన,**

**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**








తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి(జూలై 3): నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని మొలచింతలపల్లి గ్రామాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, బుధవారం ఉదయం బాధిత మహిళ ఈశ్వరమ్మ ఇంటికి వెళ్లి బాధిత ఆదివాసి మహిళ ఈశ్వరమ్మను ఆరోగ్య వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇటీవలే నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఆమె ఇంటికి వచ్చిన సందర్భంగా కుటుంబ సభ్యుల వివరాలను పిల్లల చదివు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరి కావాల్సిన అవసరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 5 లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణానికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ భూమి సాగు చేసేలా నీటి అవసరాలను తీర్చేలా చూడాలని సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మూత్రశాలలు, మరుగుదొడ్ల, కాంపౌండ్ వాల్ పనులను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పనులు పెండింగ్ లేకుండా వెంటనే పూర్తి చేయించుకోవాలని హెడ్మాస్టర్ కు సూచించారు. పనులకు ఎలాంటి నిధుల కొడతలేదని స్పష్టం చేశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందుతుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ... 9వ తరగతిలో వచ్చిన మార్కుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సబ్జెక్టుల వారిగా క్లాసులు జరుగుతున్నాయని అడిగారు. మంచిగా చదివి ఉన్నతంగా రాణించాలని సూచించారు. పాఠశాలలో హాజరు శాతాన్ని విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యఅందుతుందన్నారు. మధ్యాహ్నం భోజన కార్మికులతో కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన రుచికరంగా మధ్యాహ్నం భోజనాన్ని విద్యార్థులకు అందజేయాలని, వారంలో మూడు గుడ్లను తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. మొలచింతలపల్లి గ్రామంలోని భ్రమరాంబ కాలనీని కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించారు. మొలచింతలపల్లి గ్రామంలోని భ్రమరాంబ కాలనీని కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించారు. అనంతరం నివాసం ఉంటున్న చెంచు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆధార్ కార్డు లేని చెంచులకు కొత్త ఆధార్ కార్డు అందించేందుకు గ్రామంలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని చెంచులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆధార్ కార్డును పొందాలని సూచించారు. కొత్త రేషన్ కార్డులు ప్రభుత్వం మంజూరు చేసిన వెంటనే అందజేస్తామని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులందరికీ ఆసరా పెన్షన్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని సూచించారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన అన్ని సంక్షేమ పథకాలను చెంచులకు అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. చెంచు సమస్యలపై పూర్తి అవగాహన ఉందని అవసరాలను తీర్చేందుకే నేడు సందర్శించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

పోడు భూముల ఎవరైతే సాగు చేసుకుంటున్నారో వారికి న్యాయం చేస్తానని, కొత్తగా అడివిలో చెట్లు నరికి సాగు చేసేందుకు వీలు లేదని స్పష్టం చేశారు. అడవులు మన సంపదని అడవులను రక్షించుకోవడం మన ప్రథమ కర్తవ్యం అని కలెక్టర్ తెలిపారు. చెంచు సమస్యలన్నీ పరిష్కరిస్తామని మళ్లీ గ్రామంని సందర్శిస్తానని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్ గోపిడి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, కొల్లాపూర్ ఆర్డీవో నాగరాజు, సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్, కొల్లాపూర్ తహసిల్దార్ శ్రీకాంత్, వివిధ శాఖల అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# మైనారిటీల పట్ల ఎందుకు ఇంత నిర్లక్ష్యం..?

**- యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా కమిటీ**




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,03 : మైనారిటీల పట్ల ప్రభుత్వం ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తుందని యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ కమిటీ జిల్లా అధ్యక్షులు ముహమ్మద్ ముజాహిద్, జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వర్ సిద్ధిఖీ ప్రశ్నించారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తామని ఓట్లు వేయించుకొని మొండి చేయి చూపించిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో మీ బతుకులు మారుస్తాం అని ఎన్నో వాగ్దానాలు చేసి, బడ్జెట్ కేటాయింపుల్లో కూడా అన్యాయం చేసిందన్నారు. వర్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడుతామని ద్రోహం చేసిన కెసిఆర్ ప్రభుత్వం ఒక దద్దమ్మకు మంత్రి పదవి ఇచ్చి ముస్లిం సమాజానికి తీరని ద్రోహం చేశారన్నారు. ఓట్లు తప్ప సంక్షేమం పట్టని గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ముస్లిం మైనారిటీల సమస్యలను గాలికి వదిలేసిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బతుకులు మారుతాయని ఎన్నో ఆశలు పెట్టుకున్న ముస్లిం మైనారిటీలకు మొండి చేయి చూపడంతో ముస్లిం సమాజం కెసిఆర్ కు తగిన బుద్ధి చెప్పిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ముస్లిం సమాజం ఇకనైనా తమ జీవితాలు బాగు పడతాయని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు గెలిపించిందన్నారు. కానీ ఇప్పటి వరకు ముస్లిం మైనారిటీల సమస్యలను పరిష్కరించే నాధుడే లేడని, ప్రభుత్వం ఏర్పడి 06 నెలలు గడుస్తున్నా మైనారిటీ శాఖకు మంత్రి లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మైనారిటీలు తమ సమస్యల్ని ఎవరికి చెప్పుకోవాలని అన్నారు. మైనారిటీల పట్ల ఎందుకింత నిర్లక్ష్యం వహిస్తున్నారని, కేవలం ఓటు బ్యాంకు కోసమే మైనారిటీలు కావాలా అని ప్రశ్నించారు. మైనారిటీల సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం దురదృష్ట కరమని అన్నారు. మైనారిటీలకు బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయమే జరిగిందని, జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కృషి చేయాలని, తగినంత బడ్జెట్ కేటాయించి మైనారిటీలను అభివృద్ధి పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నీట్ నెట్ పేపర్ లీకేజీలను నిరసిస్తూ నేడు విద్య సంస్థల బంద్.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 3): నీట్, నెట్ పేపర్ లీకేజ్ లని నిరసిస్తూ కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల భారత్ బంద్ ని విజయవంతం విజయవంతం చేయాలని విద్యార్థి,యువజన సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీల ఆధ్వర్యంలో బుధవారం పిలుపునిచ్చారు. నీట్, నెట్ పరీక్షలను రద్దు చేసి రీ ఎక్షమ్ నిర్వహించాలని, ఎన్ టి ఏ సంస్థని రద్దు చేయాలచేంజ్ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం విద్యార్థి యువజన సంఘాల ఆధవర్యంలో ఈ నెల 4న జరిగే విద్య సంస్థల బంద్ నీ జయప్రదం చేయాలనిపిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధు గౌడ్ బలముల ప్రేమ్ కుమార్ మరియు విద్యార్థి సంఘాల జిల్లా నాయకులు మాట్లాడుతూ నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకేజ్ పై, అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జి తో విచారణ జరిపించి, నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించాలని, ఎన్ టి ఏ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, నీట్ విద్యార్థుల పట్ల ఎన్డీఏ ప్రభుత్వ వైఖరినీ నిరసిస్తూ ఈరోజు విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో జూలై 4వ తేదీన రాష్ట్ర వ్యాప్త విద్య సంస్థల బంద్ ను జయప్రదం చేయాలి ఆని పిలుపునిచ్చారు. నీట్ పేపర్ లీక్ అవకతవకలు జరిగాయని దేశమంతా ఆందోళనలు జరుగుతున్న నేపథ్యాన్ని మరవక ముందే మొన్న దేశవ్యాప్తంగా నిర్వహించిన యుజీసి- ఎన్ఎటి యూజీసీ- నీట్ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడాడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష లో మొత్తం 23 లక్షల 33 వేల 297 మంది, యుజీసి-ఎన్ఎటి పరీక్షలో మొత్తం 11 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాశారని, యుజీసి-ఎన్ఎటి రద్దు చేయడం వెనుక నీట్ అవకతవకలను మరిపించడం కోసమేననే అనుమానాలు కలుగుతున్నాయని ఆరోపించారు. నీట్, యుజీసి-ఎన్ఎటి పరీక్షలో జరిగిన అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జ్ చేత న్యాయ విచారణ జరిపించాలని, పరీక్ష కుంభకోణంకు బాధ్యత వహిస్తూ వెంటనే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్ టి ఏ చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని, కేంద్ర పరీక్షల నిర్వహణ బాధ్యత రాష్ట్రాలకు అప్పజెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాల నుంచి ఇప్పటివరకు విద్యార్థి సంఘా నేతల అక్రమ అరెస్టులు, నిర్బంధాలు, యూనివర్సిటీలలో స్వేచ్ఛ వక్రీకరణ ప్రజాస్వామ్యం అణిచివేత చర్యలు ఆపాలి. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలను రాష్ట్రాలకే నిర్వహించేలా అప్పజెప్పాలి. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులు లేరని పాఠశాల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని వారు డిమాండ్ చేశారు. 04న జరిగే బంద్ ను విజయవంతంకై పాఠశాలల,కళాశాల యజమాన్యం సహకరించి స్వచ్ఛందంగా బంద్ చేయాలని కోరారు. నాగర్కర్నూల్ జిల్లాలో ఉన్న పాఠశాల కళాశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వము ఉండాలని డిమాండ్ చేశారు.

## శ్రీ డాక్టర్ కే. లక్ష్మణ ని కలసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 4: ఈరోజు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాజ్యసభ సభ్యులు గౌ. శ్రీ డాక్టర్ కే. లక్ష్మణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఢిల్లీలోని వారి నివాసంలో ఆయనని కలిసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రీ మారుతీ కిరణ్ బూనేటి మరియు భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ,మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొన్నోరు

## ఎంపీటీసీలను ..ఎంపీపీని జెడ్పిటిసిని సన్మానించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**– ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**

తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో ఖిల్లా గణపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఖిల్లా ఘనపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ సమావేశంలో పాల్గొని నేటితో ఎంపిటిసిల ఎంపీపీల జెడ్పిటిసిల పదవి కాలం ముగిసిన సందర్భంగా మరియు ఎంపీపీ మరియు ఎంపీటీసీలను శాలువా కప్పి ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎమ్మార్వో ప్రజా



ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రామకోటికి భక్తిరత్న జాతీయ పురస్కారం రావడం గర్వకారణం

**– కృషి,పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించిన రామకోటి**

**– ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి**

తెలంగాణ కెరటం గజ్వేల్ డివిజన్ ప్రతినిధి జూలై 03: ఆధ్యాత్మిక రంగంలో విశేష కృషి చేసిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుకు భక్తిరత్న జాతీయ గౌరవ పురస్కారం పొందిన శుభ సందర్భంగా బుధవారం నాడు ఎమ్మెల్సీ యాదవరెడ్డి రామకోటి రామరాజుకు శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ కృషి పట్టుదల ఉంటే ఏదైనా



సాధించవచ్చు అని నేడు జాతీయ స్థాయిలో భక్తిరత్న గౌరవ పురస్కారం పొంది నేడు తెలంగాణకే భక్తి రంగంలో ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు. రామ నామమే ప్రాణమని గత 25 సంవత్సరాలనుండి నిర్విరామంగా లక్షల మంది భక్తులచే రామకోటి లిఖింపజేస్తూ వారికి ఆధ్యాత్మి మార్గాన్ని చూపిస్తూ భక్తిరత్న పురస్కారం పొందడం రామకోటి రామరాజుకే దక్కిందన్నారు. ఇలాగే మరెన్నో పురస్కారాలు పొందాలని కోరారు.

## బాల్కొండ లో బి.సి .సంక్షేమ సంఘం మహాసభ విజయవంతం



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 3: తెలంగాణ రాష్ట్ర బీ.సీ.సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలోని తెలంగాణ ఫంక్షన్ హాల్ లో బీ.సీ సంక్షేమ సంఘం మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అబ్బగోని అశోక్ గౌడ్ బీసీలను ఉద్దేశించి మాట్లాడారు. రాబోయే స్థానిక ఎన్నికలలో 42 శాతం బీ.సీ.లకు రిజర్వేషన్లు ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీ.సీ.లకు, కులగన జరిపి వారికి రావలసిన జనాభా దామాస ప్రకారం రిజర్వేషన్లు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. బీ.సీ.లు రాజకీయాలలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. త్వరలోనే బీ.సీల ,రాజకీయ పార్టీని ఏర్పాటు చేయడానికి ప్రణాళికను రూపొందిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుఅబ్బగోని అశోక్ గౌడ్ తెలియజేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు బీ.సీల.కు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా కార్యదర్శిగా ఉన్నటువంటి దాసరి మూర్తి తెలంగాణ రాష్ట్రంలో, రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ను నియమించడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని నాయకులందరూ హాజరై దాసరి మూర్తిని ఘనంగా సన్మానం చేయడం జరిగిందని తెలియజేశారు. జిల్లాలోని నూతన కమిటీలు వేయడం జరిగిందని తెలియజేశారు. బీసీ కార్పొరేషన్ నుండి బీసీలకు వారి అవసర నిమిత్తం వ్యాపార, వ్యవసాయ,ఆర్థిక ,విద్య లకు తప్పనిసరిగా బ్యాంకులను సబ్సిడీ ఇవ్వాలని తెలియజేశారు. కార్పొరేట్ విద్యా వైద్య లలో ఇష్ట రహితంగా ఫీజుల దోపిడిని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రముఖ రాజకీయ నాయకులు, బీ.సీ ల ఆశాజ్యోతి,మాజీ రాష్ట్ర పి.సి.సి . మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే,మాజీ ఎంపీ అయినటువంటి ధర్మపురి శ్రీనివాస్ అకాల మరణం పై రెండు నిమిషాలు మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించి, నివాళులర్పించారు. బీసీల మహాసభ అనంతరం నూతన మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర కమిటీలు వేయడం జరిగిందని తెలియజేశారు. నిజామాబాద్ జిల్లా నూతన కమిటీలు వేయడం జరిగిందని కమిటీలో భాగంగా నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు గా సూరినిడా దశరథ్, నిజామాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్గా సుభాష్ గౌడ్, నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం ఉపాధ్యక్షుడిగా బండి మల్లేష్, బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలం అధ్యక్షుడిగా చింత గణేష్, ముప్ కాల్ మండల అధ్యక్షుడుగా గోపి రాం. నియమించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర శ్యామ్, బాల్కొండ నియోజకవర్గం సంక్షేమ సంఘంఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్, బీసీ నాయకులు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేశారనిఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ . అశోక్ గౌడ్ తెలిపారు.

## మర్పల్లిబిజెపి ఎర్రోళ్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి 03: పార్లమెంట్ లో రాహుల్ గాంధీ హిందువుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా మర్పల్లి మండలంలోని బస్టాండ్ పక్కన బిజెపి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్ గారు మండల అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి గారు మండల ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల లక్ష్మణ్ గారు. రాహుల్ గాంధీ హిందువులకు వ్యతిరేకంగా ఒక ప్రణాళికతో సనాతన ధర్మాన్ని కించపరుస్తూ హిందుత్వాన్ని నాశనం చేసే విధంగా ప్రవర్తించడం దురదృష్టకరం అన్నారు హిందువులు ఎప్పుడూ హింసనే ప్రేరేపిస్తారని హింస ద్వేషం వాటితో ఉన్నవాడు చేస్తారన్ని హింస ద్వేషం వాటితో దేశాన్ని వల్లకాడు చేస్తారని విధంగా అక్కాసు వెళ్ళకడం కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపానికి నిదర్శనమని అన్నారు మరి ఈ దేశంలో హిందువులు హింసను ప్రేరేపిస్తే ఇతర ఇతర మతాలకు చెందిన వారు ఇక్కడ ఉండేవారా అని ప్రశ్నించారు హిందువులు హింసను ప్రేరేపిస్తే మరి దేశంలో తీవ్రవాద దాడులు జమ్మూ కాశ్మీర్లో రాళ్లదాడులు పూజారుల హత్యలు మతం పేరుతో ఈ దేశంలో నెలకొంటున్న దాడులకు కారకులు ఎవరో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని అన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు



రాహుల్ గాంధీ హిందువులు ఓట్లు వేస్తే గెలవలేదా అని పేర్కొన్నారు రాహుల్ గాంధీ హిందూ సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని తాను అన్న మాటలను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీలో ఉన్న హిందువులు ఇట్టి విషయాన్ని అర్థం చేసుకోవాలని భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గట్టి గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా వాళ్లు పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో బిజెపి మల్లేష్ యాదవ్ రామేశ్వర్ రెడ్డి ఎర్రోళ్ల లక్ష్మణ్ శ్రీధర్ రెడ్డి రవీందర్ రెడ్డి యాదవ రెడ్డి సుభాష్ మధుకర్ శ్రీశైలం గౌడ్ శ్రీకాంత్ రాము జగన్నాథం గణేష్ చంద్రశేఖర్ మైపాల్ అశోక్ అదేవిధంగా పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది...

## పలు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్న:చేవెళ్ల శాసనసభ్యులు కాలె యాదయ్య ...







తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 4: చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో పరిధిలో 3లక్షల 73 వేల తో నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,3లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ శంకుస్థాపన మరియు 10 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డుని ప్రారంభించిన లిశాసనసభ్యులు కాలే యాదయ్య ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు,ఎంపీటీసీలు,సర్పంచులు మరియు

## వికారాబాద్ జిల్లాపరిగి పురపాలక సంఘంసీసీ రోడ్డు పనులు ప్రారంభం పురపాలక చైర్మన్ శ్రీ ముకుంద అశోక్ కుమార్







తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 4: పరిగి పురపాలక సంఘ పరిధిలో గల 2 వ వార్డులో జనరల్ ఫండ్ ద్వారా 4 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన పురపాలక చైర్మన్ అశోక్ కుమార్ కౌన్సిలర్ అర్చన రవికుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీ పనులను చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆంజనేయులు మార్కెట్ మాజీ చైర్మన్ సురేందర్ కౌన్సిలర్స్ ఎదిరే కృష్ణ తంగడపల్లి వెంకటేష్ మౌలానా పురపాలక కమిషనర్ వెంకటయ్య యువ నాయకులు చంద్రశేఖర్ ఆయా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 3: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో సతీసమేతంగా పాల్గొన్న గౌరవ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఆలయానికి విచ్చేసి శాసన సభ్యులు మరియు ఆయన సతీమణి శ్రీమతి అనుపమ సంజీవ రెడ్డి తో కలిసి బాబా పూజ కార్యక్రమంలో పాల్గొని ఆశీస్సులు తీసుకోవడం జరిగింది ఆనతరం ఆలయ కమిటీ సభ్యులు శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి కి మరియు శ్రీమతి అనుపమ సంజీవ రెడ్డి ని సన్మానించడం జరిగింది కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు సీనియర్ నాయకులు అడ్వకేట్ భోజి రెడ్డి. రమేష్ చౌహన్ .ముదిరాజ్ శంకర్ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## నారాయణఖేడ్ నుండి సిర్గాపూర్ వేస్తున్న రోడ్డు పక్కల సేఫ్టీన్ ఏర్పాటు చేయాలి సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆనంద్ చిరంజీవి

తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 3 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నుండి సిర్గాపూర్ వరకు డబుల్ రోడ్ శాంక్షన్ కావడంతో పనులు చేపట్టడం జరుగుతుంది కానీ అక్కడ ఉన్న గుంతలు పడడంతో రాత్రుల్లో ఇంటికి వెళ్లడానికి గాని నారాయణఖేడ్ రావడానికి గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు చేపట్టడం జరుగుతుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి సేఫ్టీని ఏర్పాటు చేయాలని అన్నారు ఇలాగే వదిలేస్తే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో అశోక్ సంజు తదితరులు పాల్గొన్నారు

## అచ్చంపేటలో రోడ్డు ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టిన మున్సిపల్ అధికారులు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 3): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మున్సిపల్ పరిధిలోని 9 మరియు 10 వార్డులైన మధుర నగర్ కాలనీ మరియు జే కే ఆర్ వైన్స్ వెనుకవైపు లో రోడ్డుపైకి ఆక్రమించి కట్టుకున్న అక్రమ నిర్మాణాలను బుధవారం నాడు మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ తన సిబ్బందితో జెసిబి ద్వారా తొలగించారు. ఇదే విషయమై మున్సిపల్ కమిషనర్ ను ఫోన్ ద్వారా సంప్రదించగా మధుర నగర్ కాలనీలో రోడ్డుపై ఆక్రమించుకున్న అక్రమ నిర్మాణం వల్ల ద్విచక్ర వాహనదారులు తరచుగా కింద పడటం జరుగుతుందని, గతంలో కూడా అట్టి అక్రమ నిర్మాణాన్ని రెండుసార్లు తొలగించినా మరల నిర్మించడం జరిగినందున తరచుగా ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో పై అక్రమణలను తొలగించడం జరిగిందని తెలిపారు. ఇట్టి అక్రమ నిర్మాణాల తొలగింపు కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయం సిబ్బంది టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ మనోజ, హెల్త్ ఇన్స్పెక్టర్ తిరుపతయ్య, వార్డు ఆఫీసర్లు దీపక్, నిరంజన్, అనిత తదితరులు పాల్గొన్నారు.

## లంచలాలకు అలవాటు పడ్డ అక్రమాలకు పాల్పడుతున్న దోమ ఎస్ఐ ఆనంద్ కుమార్

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 4: దోమ మండల్ గుండాల గ్రామంలో శ్రీత గౌరవనీయులైన దోమ మండల్ ఎస్సై గారికి నమస్కరించి రాయునది ఏమనగా, విషయం దోమ మండల గుండాల గ్రామం కి చెందిన బోయిని చెన్నయ్య సన్నాఫ్ దత్తయ్య నిన్న సమయము 5 గంటల సమయంలో వేరే వాళ్ళ దగ్గర ఉండడంతో కక్షపూర్వకంగా వేరే వ్యక్తి నా పై దాడి చేయడం జరిగింది నేను అనగా భారత వికలాంగుల సంఘం పరిగి అసెంబ్లీ మీడియా కన్వీనర్ తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా రిపోర్టర్ చెన్నయ్య అను నేను ఐదు గంటల సమయం కి గ్రామ శివారులో కోళ్ల శివయ్య పొలం దగ్గర వెళ్లిన అక్కడ కూర్చొని ఉన్న సమయంలో 10 15 నిమిషాలు టైంలో చిన్న వార్త రాస్తుండగా మాట్లాడుతున్న సమయంలో పర్మిషన్ లేని కోళ్ల ఫారాలు దాన బండి రావడంతో అక్కడ నా బైకు మట్టి రోడ్ పైన ఉన్న సందర్భంలో నా బైకు పెట్టడంతో ఈ బైక్ ఎవరిది తీయమని అడగడంతో కొద్దిగా నేను రాలేని స్థితిలో దూరంగా ఉన్నాను కాబట్టి మీరు తీయమని రెస్పెక్ట్ చేయడంతో కోడిపాం యజమాని నువ్వు ఇవ్వడవు ఇక్కడ రాడవడానికి నీ అమ్మ జాగిర నానా బూతులు తిట్టి కుంటి లంజా కొడకా అనడం కాకుండా నాపై వికలాంగుని పై చేయి చేసుకోవడం గల్లా పట్టి



చేయి చేసుకోవడం దురదృష్టకరం ఇప్పటికైనా స్పందించి ఎస్ఐ గారు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నమస్కరించి రాయున పత్రం, సాక్షాలు ఎవిడెన్స్ రికార్డింగ్ వీడియోస్ తర్వాత సమర్పిస్తానని విన్నవించుకోవడం జరిగింది.

## అఖిలభారత పద్మశాలి ఇంజనీరింగ్ విభాగం సంయుక్త కార్యదర్శిగా పద్మా వెంగళ..

మేడ్చల్ మల్కాజిగిరి, జులై 3 (తెలంగాణ కెరటం): అఖిలభారత పద్మశాలి ఇంజనీరింగ్ విభాగం సంయుక్త కార్యదర్శిగా పద్మా వెంగళ నువ్వు నియమించినట్లు అధ్యక్షులు కందగట్ల స్వామి తెలిపారు.

బుధవారం హైదరాబాదులోని నారాయణగూడ పద్మశాలి సంఘం భవన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, అఖిలభారత పద్మశాలి సంఘం ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు డాక్టర్ డాక్టర్ పుట్ట పాండురంగయ్య ఆధ్వర్యంలో జరిగిన జనరల్ బాడీ మీటింగ్ లో కార్యదర్శిగా ఎన్నికైన పద్మ వెంగలకు నియామక పత్రం అందజేశారు. తనపై నమ్మకంతో తనకి పదవిని ఇచ్చిన పెద్దలకు




కృతజ్ఞతలు తెలుపుతున్నానని, సంఘ అభివృద్ధికి శయ శక్తుల కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వెంగళ మధుసూదన్, రాజ్ కుమార్, జగదీష్, రుద్ర అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## చీడ పీడల నుండి రైతులు అప్రమత్తంగా ఉండాలి

తెలంగాణ కెరటం:కంగ్టి నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 3: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ కంగ్టి మండల పరిధిలోని తాడ్కాల్ గ్రామ శివారులోని పెసర పంట పొలాలను ఏ డి ఏ నూతన్ కుమార్ బుధవారం పంటలను పరిశీలించారు ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ ,,, పెసర పంట నీ సోకిన మోసాయిక్ తెగులను నివారించుకునే కొర్కై పెసర పంట వేసిన రైతులు వెక్టర్,తెల్ల దోమని నివారించడానికి అజాడిరాక్టిన్ 0.03. డబ్ల్యూ ఎస్పీ 5జ/10%శ్రీ% లేదా మిథైల్ డెమెటాన్ 25 ఈసీ 1.6 ఎమ్మెల్ /లేదా థయామెథాక్సామ్ 25 డబ్ల్యు జి 2 గ్రాముల మందు సన్నగాపిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఏ



ఓ వెంకటేశం.మరియు ఏ ఈ ఓ సంతోష్ రైతులు జైపాల్. తదితరులు పాల్గొన్నారు

## పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ గా ఈర్ల శంకర్ ఎన్నిక

తెలంగాణ కెరటం, జూలై 03, మందమర్రి: మంచిర్యాల జిల్లా పశు సంవర్దక శాఖ జాయింట్ డైరెక్టర్ గా నియమితులైన డా .ఈర్ల శంకర్ ని జిల్లా కురుమ సంఘం ఆద్వర్యం లో అధ్యక్షుడు గుంట శ్రీశైలం ఘనంగా బుధవారం సన్మానం చేశారు .ఈ సందర్భంగా ఈర్ల శంకర్ మాట్లాడుతూ రెండో విడత గొర్రెల పంపిణీ కి సంబందించిన పెండింగ్ డిడి లను సత్వరమే ఇప్పించాలని కోరారు . జెడి వెంటనే స్పందించి కురుమ గొల్ల లకి సంబందించిన సమస్యలని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యకులు వెనంక కుమార్, కోరే రంజిత్, ప్రధాన కార్యదర్శి కొంగొండ మధు,



యువత అధ్యక్షుడు వేనంక శ్రీనివాస్ , రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏనుగుల బీరయ్య, రాస అశోక్, అన్నం మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడితే చిత్తడైన రోడ్డును మరమ్మత్తు చేయించిన ఎమ్మెల్యే




తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 03 : మండలం లోని వడ్లూరు నుండి కొండాపూర్ వెళ్లే దారిలో రోడ్డు మొత్తం గుంతలు పడి, బురద మయమై రోడ్డుపై వెళ్తున్న ప్రయాణికులకు ఇబ్బందిగా ఉందని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకుపోగా, ఆయన సొంత ఖర్చులతో మొరం పోయించి, మరమ్మత్తు చేయించి రోడ్డును బాగు చేయించడం జరిగింది. గతంలో ఎన్నోసార్లు నాయకుల దృష్టికి తీసుకు పోయిన సమస్య పరిష్కారం కాలేదని, ఎమ్మెల్యే గారికి విషయం తెలుపగానే, సమస్యను తీర్చినందుకు వడ్లూర్ గ్రామ ప్రజలందరూ కృతజ్ఞతలు తెలుపడం తెలిపారు. ఈ రోడ్డు మరమ్మత్తు చేయడం ద్వారా వడ్లూర్, ఖాసీంపేట, పారువెల్ల, గాలిపెల్లి, మాదాపూర్ గ్రామస్థులకు సౌకర్యంగా ఉంటుందని గ్రామస్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, పులి సంతోష్, రాసురి మల్లికార్జున్, మంద శేఖర్, పులి రమేష్, కుక్కల రాములు, జలపతి రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదేవి తిరుమల లక్ష్మణాచార్యులుకు ఘనంగా పదవీ విరమణ అభినంద కార్యక్రమం

దుబ్బాక:జూలై03,(తెలంగాణ కెరటం): దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేట వార్డులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయురాలు కలకుంట్ల శ్రీదేవి తిరుమల లక్ష్మణాచార్యులుకు బుధవారం రోజున ఘనంగా పదవీ విరమణ అభినంద కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి దుబ్బాక జే.ప్రభుదాస్ మాట్లాడుతూ, తెలుగే మనది తెలుగే మనది తెలుగే మానిధి తెలిగే మా భవితకు పునాది అన్నట్లు మాతృభాష తెలుగు కాళోజి అన్నట్టు బడి పలుకుల భాష కాదు పలుకుబడి ఉన్న భాష తెలుగు అని తెలుగు బోధన చేసి తెలుగు వ్యాకరణ పద్ధతులు బోధించి సందులైన సమాసం అయిన పద్యాలైనా గధ్యాలైనా అమ్మ చేతి ముద్దపెట్టిన అలవోకగా నేర్పించి. అమ్మ భాష ఎల్లప్పుడూ కమ్మని భాషగా బోధన రుచులను చూపించిన మన తెలుగు మాతాజీ కలకుంట్ల శ్రీదేవి గురులే ప్రత్యక్ష దేవాలయ తమ బోధనలతో పుస్తకాల చేత బూని మస్తకాలను సానబెట్టి విలువలను, విషయాలను వినమ్రత తో ఉన్న విద్యార్థులకు రంగరించి ధారపోసిన వారు శ్రీదేవి చదువు లేని బతుకు అమావాస్య చీకటిని. చదువుతేనే జీవనం నందనవమన్నారు. చదువు రాని వారికి మిగిలేది మనోవేదనని విద్యార్థులకు ఎన్నో నీతి వాక్యాలు చెప్పి భాషా సామర్థ్యాలను సులభంగా తమ మేధస్సుతో బోధించి విద్యార్థుల జీవితాలను తమస్సు నుండి అంటే చీకటి నుండి ఉషస్సు వైపు అనగా వెలుగు వైపు కు నడిపించిన శ్రీదేవి విద్యార్థుల గుండెల్లో నిత్యం కొలువైన వేల్పులు వారి వద్ద శిష్యరికం చేసిన విద్యార్థులు వారి జీవితానికి పూల బాటలు మార్చినట్లు తెలిపారు మరియు. వీరు ఎల్లారెడ్డి పాఠశాల ప్రాంగణములో పదోతరగతి వరకు విద్యాభ్యాసం చేశారు. ఎల్లారెడ్డి జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేశారు. మెదక్ పట్టణములో టి.టి.సి శిక్షణ పొందారు. స్వయంకృషితో ఎక్స్ టర్నల్ గా డిగ్రీ, యం.ఏ., బి.ఇ.డి. పట్టభద్రులైనారు. మాతృ భాష తెలుగులో ఎం.ఏ. లో ఉత్తీర్ణత సాధించాఅన్నారు. స్వేచ్ఛాభావలహరిలో ఓలలాడుతూ ఉద్యోగ సాధనలో కృత కృత్యులయ్యారు. సమాజాన్ని నడిపించే ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా 13వ జూలై 1983లో సిపిఎస్ ఎల్లారెడ్డి లో జీవితాన్ని మలుపు తిప్పారు. లింగంపేట, ఎల్లారెడ్డి, దుబ్బాక, చెల్లాపూర్, మళ్లీ దుబ్బాక పాఠశాలలో చిన్నారులతో అక్షరాలు దిద్దించి, పాఠాలు బోధించి వారి భావి జీవితమునకు పూలబాటలు పరిచారు అన్నారు. ఉద్యోగయానంలో ప్రమోషన్ పొంది మిరుదొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు గా 2009లో బాధ్యతలు స్వీకరించారు. మిరుదొడ్డి, దుబ్బాక ఓసారి బాలుర మరోసారి బాలికల ఉన్నత పాఠశాలలో భావి భారత పౌరుల కళ్ళలో వెలుగులు నింపుతూ 2018లో ధర్మాజీపేట ఉన్నత పాఠశాలలో ప్రవేశించి అందరి మన్ననలను అందుకున్నారు. తెలుగే మన భవితకు పునాది అని తెలుగును అత్యద్భుతంగా, అమ్మచేతి ముద్దపెట్టినట్టు, అలవోకగా నేర్పించి మన మాతృభాషలోని మాధుర్యాన్ని చవిచూపించి ఎంతోమంది విద్యార్థులను కవులుగా, ఉపాధ్యాయులుగా, ఉన్నతశ్రేణి ఉద్యోగులుగా తీర్చిదిద్దిన కవయిత్రి వీరు. తమ ఉద్యోగ ప్రయాణ నావ లో తేదీ 30వ జూన్ 2024 నాటికి పదవి విరమణ దశకు చేరుకున్నారు. పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం లో 41 సంవత్సరాలుగా అవిరళంగా కొనసాగారు. దుబ్బాక మండల మరియు మెదక్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డులు అందుకున్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా లయన్స్ క్లబ్ , సావిత్రిబాయి పూలే, మదర్ థెరిసా అవార్డులు సాధించారు. తెలంగాణ అవతరణ ఉత్సవం శుభ సందర్భముగా ప్రభుత్వం వారిచే దుబ్బాక మండల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా పురస్కారం అందుకున్నారు. పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన, క్రీడల్లో రాణించిన విద్యార్థులకు వివిధ పాఠశాలల్లోని నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహకారంతో పాటు పుస్తకాలు, పెన్నులు, బట్టలు బహుకరించారు, బాలికల ఉన్నత పాఠశాల దుబ్బాకలో విద్యార్థులలో పఠనాభిలాషను పెంపొందించే ఉద్దేశ్యంతో గ్రంథాలయం ప్రారంభము చేసి సేవా భావాన్ని చాటుకున్నారు. మారుతున్న కాలానికనుగుణంగా మెదులుతూ యువ ఉపాధ్యాయులతో పోటీ పడి నేటికీ అలుపెరుగని కృషి చేసిన విద్యా మూర్తి, కార్యదీక్ష తో సహృదయమూర్తిగా, ప్రతి మదిలో కొలువున్న సౌజన్యమూర్తి 41 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగము అనుభవాలను నెమరువేసుకుంటూ వారి శేష జీవితం ఆయురారోగ్య సంపదలతో నిత్య పరిమళభరితంగా ఉండాలని కొనియాడారు. మరియు శ్రీదేవిని పాఠశాల తరపున బంగారము మరియ శాలువ, మెమొంటోస్ తో ఘనంగా సత్కరించారు. పాఠశాల అన్ని తరగతుల విద్యార్థిని విద్యార్థులు శ్రీదేవిని ఘనంగా శాలువలతో, బహుమతులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో... ధర్మాజీపేట వార్డు కౌన్సిలర్లు బత్తుల స్వామి, దుబ్బాక బాలకృష్ణ గౌడ్, దివిటి కనకయ్య, కోఆప్షన్ మెంబర్ పెంటమ్మ మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు మరియు పూర్వ విద్యార్థులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు..ఎం డి సాదత్ అలీ ,పి శ్రీనివాస్ గౌడ్, కె .వెంకట కృష్ణమాచారి,డి. కృష్ణమూర్తి , ఆర్.శ్రీనివాస్ రెడ్డి, కె శ్రీకాంత్,బి. నరేష్, పి.బాలకృష్ణ ,ఆర్ పద్మావతి,ఎం అశోక్ ,వి శైలజ ,సిహెచ్ చంద్రశేఖర్, వి.నరేష్ బి రాజేందర్ , రేణుక మరియు సిఆర్పి టి నవీన్ కుమార్ పాల్గొన్నారు.



## భారతదేశంలో మహిళలకు, పురుషులకు పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యను అందించిన మహాత్మ జ్యోతిబాపూలే



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 3 : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో నీ బస్టాండ్ సమీపంలో రైల్వే స్టేషన్ కు వెళ్లే రహదారి పక్కనే గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి మోర్తాడ్ మండల దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మోర్తాడ్ మండల దళిత సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ భారత దేశంలో అగ్రవర్ణాలు తమ వారికి పాఠశాలలను ఏర్పాటు చేసుకుని, దళిత బడుగు బలహీన మైనార్టీ వర్గాలను చదువుకు దూరం చేయడమే కాకుండా గ్రామంలోని దూర ప్రాంతంలో నివాసం ఉండేలా, బతుకు భారమై, బుక్కెడు మెతుకుల కోసం, విద్యకు సైతం దూరం కావడంతో, ఈ విషయాన్ని గమనించిన మహాత్మ జ్యోతిబాపూలే భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా బుధవార్ పేట్ ప్రాంతంలోని అన్నా సాహెబ్ సిమ్ ప్లమ్ కర్ వాడలో 8 మంది బాలికలతో పాఠశాలను ఏర్పాటు చేసి విద్యను అందించడంతో, దీంతో అనతి కాలంలోనే 48 మంది పాఠశాలల్లో బాలికలు చేరడం జరిగిందని అంతే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించాలన్న లక్ష్యంతో భారతదేశంలో 48 పాఠశాలలను ఏర్పాటు చేసి మహిళలకు పురుషులకు విద్యను అందించిన ఏకైక మహాత్మా జ్యోతిబాపూలే అని వారు కొనియాడారు. భారతదేశంలో ఈరోజు ఉన్నత విద్య అన్ని వర్గాలకు అందుతుందంటే ఆ ఘనత మాత్మ జ్యోతిబాపూ లేదని వారు కొనియాడారు. కార్యక్రమంలో మండల దళిత సంక్షేమ సంఘం నాయకులు మల్లురి రాజారామ్, దశరథ్, బాబురావు జాంబవ , మామిడి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ కు చేరుకున్న మృతదేహాలు



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి (జులై 3 ) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మహారాష్ట్రలోని నిన్న జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు ముస్లిం యువకులు మృతి చెందిన విషయం తెలిసింది వారి మృతదేహాలు ప్రత్యేక అంబులెన్స్ ద్వారా వారి వారి ఇళ్లకు నేడు చేరాయి. ఫిరోజ్ కురిసి మజీద్ పటేల్ మృతదేహాలు హైదరాబాదులో వారి ఇంటికి చేరుకున్నాయి. రఫిక్ కురిసి మహబూబ్ కురసి మృతదేహాలు నారాయణఖేడ్ కు వచ్చాయి. కంగ్టి గ్రామానికి ఫెరోజ్. మృతదేహం చేరుకుంది వీరిని చూసిన వారంతా కన్నీటి పర్యంతమయ్యారు

## మాతృ మరణాలు జరగకుండా సమర్థవంతంగా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 3: వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి మాత్రం మరణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి వచ్చిన ఈ కాలంలో ప్రసవ సమయంలో మాతృ మరణాలు సంభవించకుండా జాగ్రత్త పడడం వైద్యాధికారుల కర్తవ్యం అని అన్నారు. మాతృ మరణాలు జరుగకుండా ఏ. ఎన్.ఎమ్. స్థాయి నుండి వైద్యాధికారి మరియు జిల్లా స్థాయిలో ఎం.సి.హెచ్.ప్రోగ్రాం అధికారి వరకూ అందరూ బాధ్యత తో ఉండాలని , నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ హెచ్చరించారు ..ఈ కార్యక్రమంలో..జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.చంద్రశేఖర్, ఎం.సి.హెచ్.ప్రోగ్రాం అధికారి డా.శోభారాణి, డి.సి.హెచ్.ఎన్.డా.విజయలక్ష్మి, సంబంధిత వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## పదవి విరమణ పొందిన ఎంపీటీసీ కి ఘన సన్మానం

తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 03 : గుగ్గిళ్ల ఎంపీటీసీ గా గత ఐదు సంవత్సరాలనుండి నిస్వార్థంగా సేవలు అందించి, గుగ్గిళ్ల, గాగిల్లాపూర్, తిమ్మాయిపల్లి గ్రామాల అభివృద్ధికి నిరంతరం పాటు పడి, బుధవారం పదవి విరమణ పొందిన ఎంపీటీసీ కొమిరే మల్లేశం గౌడ్ ను పలువురు గాగిల్లాపూర్ నాయకులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అన్నాడి సత్యనారాయణ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మరవేణి వెంకటేశం, మాజీ వార్డు సభ్యులు నేరెళ్ల లక్ష్మణ్, సొల్లు బాలయ్య, అన్నాడి శ్రీనివాసరెడ్డి, అన్నాడి తిరుపతిరెడ్డి, బద్దం రమణారెడ్డి, కల్లేపల్లి శ్రీనివాస్, గున్నాల అంజయ్య, పూజారి కాచం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



## కామారెడ్డి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మిక తనిఖీలు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 3: ఉదయం 10 గంటల ప్రాంతంలో నేరుగా ఈ ఓపి, ట్రామా, ఓ,టి మేల్, ఫి మేల్, పోస్ట్ ఒప్పొ రేట్, తో సహ అన్ని విభాగాలు పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగింది. ఇంకా కామారెడ్డి ఆసుపత్రిలో మెరుగైన సేవలు కొరకై రోగులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా సూపరిండెంట్ డాక్టర్ రామ్ సింగ్ కు సూచించడం జరిగింది. తర్వాత రోగులకు సంబంధించి అవసరాల నిమిత్తం ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే దాని తొందరలోనే చర్చించి ప్రాబ్లమ్స్ సాల్వ్ చేద్దామని తెలియజేయడం జరిగింది. ఈ మధ్యలో జరిగినటువంటి చిన్న చిన్న రిపేర్లు అన్ని కూడా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు రాబోయే రోజుల్లో కూడా కచ్చితంగా ప్రజలకు మెరుగైన వైద్యం అందేటట్లు జిల్లా జనరల్ ఆసుపత్రి మెడికల్ కాలేజ్ వారి ఆధ్వర్యంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని దానికి అవసరమైనటువంటి అన్ని రకాల సహాయ సహకారాలు జిల్లా కలెక్టర్గా అందిస్తానని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ శ్రీమతి విజయలక్ష్మి , డిఎంహెచ్ ఓ డాక్టర్ చంద్రశేఖర్ ,మరియు డిప్యూటీ సూపర్ ఇండెంట్లు డాక్టర్ ఆఫీస్ గోరి మరియు డాక్టర్ బన్సీలాల్, వివిధ విభాగాల హెచ్ ఓ డి లు మరియు డి ఎం హెచ్ ఓ సిబ్బంది పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా అధ్యక్షులు జయమ్మ నియమకం



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 4: ఉమేష్ రేట్స్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మైల్ పాక రామచందర్ ఆల్ ఇండియా ముస్లిం రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఇస్లాముదిన్ ఆధ్వర్యంలో నేషనల్ ఉమెన్స్ రైట్స్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఉరడి జయమును నియమిస్తూ నియమిస్తూ నియమ పత్రాన్ని అందజేయడం జరిగింది

## పోతారం ప్రాథమిక పాఠశాలను పునః ప్రారంభించిన జిల్లా విద్యాధికారి

తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 03 : మండలంలోని పోతారం గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల గత 15 సంవత్సరాల నుండి విద్యార్థులు లేక మూతపడి ఉన్న పాఠశాలను బుధవారం రోజున జిల్లా విద్యాధికారి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో పాఠశాల ఉండాలనే ఉద్దేశంతో పోతారం గ్రామంలో విద్యార్థులు లేక మూతపడిన పాఠశాలను ప్రారంభించడం జరిగింది.

విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లు పంపిణీ చేసిన అనంతరం మూతబడిన పాఠశాల భవనంకు రంగులు వేయించి, రిపేర్లు చేయించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మప్ప, సెక్టోరల్ ఆఫీసర్ భాస్కర్ గారు, ఎంపీఓ విష్ణు, ఎంఎల్ఓ లక్ష్మి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, పాఠశాల ఉపాధ్యాయుడు రఘునాథ్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి రేణుక, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్, అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,03 : కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సుమారు 39,04,524 ముప్పై తొమ్మిది లక్షల నాలుగు వేల ఐదు వందల ఇరవై నాలుగు రూపాయల విలువగల 39 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం పంపిణీ చేశారు. కోరుట్ల మండలంలోని మాదాపూర్, మోహన్ రావుపేట, చిన్న మెట్పల్లి, కల్లూరు, వెంకటపూర్ గ్రామలకు చెందిన వారికి 7,00,812 ఏడులక్షల ఎనిమిది వందల పన్నెండు రూపాయల విలువగల 7 కళ్యాణ లక్ష్మి చెక్కులు మొత్తం 46,05,336 నలపై ఆరు లక్షల ఐదు వేల మూడువందల ముప్పై ఆరు రూపాయల విలువగల 46 కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, ఎంపీపీ తోట నారాయణ, మైనారిటీ నాయకులు ఫహీం, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేల్పూర్ లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 3 : నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ 12 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ కార్యక్రమం వేల్పూర్ మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. వేల్పూర్ మండలంలో 12 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను తహసిల్దార్ డి. సరిత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి, రాము, రాజేందర్, మల్లేష్, రమణ, దామోదర్ గౌడ్, నరేందర్,చరణ్, బద్దం గంగారాం, భగవాన్ దాస్, మల్లారెడ్డి, ప్రవీణ్, నరేష్, పద్మారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యూపీలో మత కార్యక్రమంలో 116 మంది మృతి చెందిన సంఘటనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపి బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలి.



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 4: ఉత్తర ప్రదేశ్ లోని హత్రాస్ జిల్లా ఫుల్ రయీ గ్రామంలో భోలే బాబా దర్శనం కోసం మరియు అతని పాదాల చుట్టూ ఉన్న మట్టి సేకరించే ప్రయత్నంలో నిన్న జరిగిన తొక్కిసలాటలో 116 మంది మరణించడం, సుమారు 300 మంది గాయపడిన సంఘటన అత్యంత విషాదకరమని అంబేద్కర్ సంఘాల జిల్లా నాయకులు అంజి రావణ్ ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. మరణించిన వారిలో 108 మంది మహిళలు 7గురు చిన్నారులు ఉన్నారన్నారు. సంఘటనపై ఎఫ్ ఐ ఆర్ నమోదు అయినందున బాధ్యులను వెంటనే అరెస్ట్ చేయాలని, మరణించిన వారి కుటుంబాలకు సత్సంగ్ సంస్థ నుంచి పది లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. వేలాదిమంది భక్తులు వస్తారని తెలిసినా తగిన ఏర్పాట్లు నిర్వాహకులు చేయలేదన్నారు. సంఘటనకు నిర్వాహకులు పూర్తి బాధ్యత వహించాలన్నారు. 2005 నుండి నేటి వరకు దేశంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన మత కార్యక్రమాలలో సుమారు 2000 మంది చనిపోయారని, ఈ సంఘటనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా సరైన చర్యలకు గైకొనాలని కేంద్ర ప్రభుత్వాన్ని అంజి రావణ్ డిమాండ్ చేస్తుంది.

# సీఎం ఊరుకెళ్లే రోడ్డు... ఇరుకు రోడ్డు.

**– పట్టించుకోని సంబంధిత అధికారులు**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 3): నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం సీఎం రేవంత్‌రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి మీదుగా వెళ్లే దారి. ఉప్పునుంతల మండల కేంద్రం నుండి వంగూరు వరకు డబుల్ రోడ్డు పనులు పూర్తయినా ఉప్పునుంతల, కాంసానిపల్లిలో మాత్రం అసంపూర్తిగా రోడ్డు పనులు ఉన్నాయి. కొద్దిపాటి దూరంలో కాంసానిపల్లి, ఉప్పునుంతలలో రోడ్డు విస్తరణ పనులు నేటికీ మొదలు పెట్టలేదు. హైద్రాబాద్ నుండి శ్రీశైలం వెళ్లే వారు, అచ్చంపేట నుండి హైద్రాబాద్‌కు వెళ్లే వారు ఎక్కువ శాతం ఈ రోడ్డు మార్గం గుండానే వెళ్తున్నారు. దూర, వ్యయభారం తగ్గడంతో పాటు సీఎం స్వంత ఊరు నుండి వెళ్తున్నామన్న ధీమాతో ఈ రోడ్డు గుండా వెళ్దామంటే ఉప్పునుంతల పోచమ్మ గుడి ప్రాంతంలో, కాంసానిపల్లిలోని అంబేడ్కర్ చౌరస్తా నుండి గ్రామ పంచాయతీ వరకు ఇరుకైన రోడ్డు ఉండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కల్గుతుంది. ఇరుకైన రోడ్డుపైనే రాళ్లు, ఇతర వస్తువులు ఉంచి కనీసం ఒక్కకారు, చిన్న వాహనం కూడా వెళ్లడానికి స్థలం లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ప్రయాణీకులు వెళ్లాల్సి వస్తోంది. దూర, వ్యయ భారం తగ్గుతుందని వాహనదారులు ప్రయాణికులు ఈ మార్గం గుండా వెళ్దామంటే అన్ని ఆటంకాలే కల్గుతున్నాయి. అత్యవసర సమయంలో హైద్రాబాద్, కల్వకుర్తికి తక్కువ దూరం ఉందని ఈ మార్గం గుండా వెళ్దామనుకున్న వారికి నరకమే కన్పిస్తుంది. ఈ మార్గం గుండా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, వ్యాపారులు, దూర భారం తగ్గుతుందని నిత్యం వందలాది ప్రైవేటు వాహనాలు, ఆర్టీసీ బస్సులు, లారీలు, డీసీఎంలు, ఇతర వాహనాలు వెళ్తున్నాయి. ఉప్పునుంతల పోచమ్మ గుడి నుండి ప్రాంతంతో పాటు, కాంసానిపల్లి గ్రామం మధ్య నుండి రోడ్డు మార్గం ఉండటంతో తీవ్ర అంతరాయం కల్గుతోందని వాహనదారులు అంటున్నారు. అలాగే రోడ్డుపైనే ప్రైవేటు వాహనాలు నిలిపి ఉంచడం కూడా అంతరాయం కల్గుతోంది. ప్రమాదాలు కూడా అధికంగానే జరుగుతున్నాయి.

ఆ గ్రామాలకు పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులు ఉన్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. సమస్య గూర్చి వారికి తెలిసినా పెడ చెవిన పెడుతున్నారు. వారికి వివిధ మాధ్యమాల ద్వారా సమస్యను కళ్లకు కట్టినట్లు పంపించినా అది మాకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు ఈ మార్గంపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా సమస్యను పరిష్కరించాలని వాహనదారులు, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# తిమ్మా నగర్ సొసైటీ కార్యదర్శి పదవి విరమణ



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 3: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం తిమ్మా నగర్ గ్రామంలోని వ్యవసాయ పరపతి సహకార సంఘం కార్యదర్శి డి అశోక్ గౌడ్ పదవి విరమణ సన్మాన మహోత్సవం కార్యక్రమం బుధవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని డిసిసిబి బ్యాంక్ సిబ్బంది అశోక్ గౌడ్ దంపతులకు శాలువాతో పూలదండలతో సన్మానించారు. అశోక్ గౌడ్ గత 37 సంవత్సరాల నుండి వ్యవసాయ సహకార పరపతి సంఘం సభ్యులకు మరియు రైతులకు మరియు బ్యాంకు సిబ్బందికి ఎన్నో సేవలు చేశారని వారు పేర్కొన్నారు. సంఘం పరిధిలో ఆయన చేసిన సేవలు రైతులు మర్చిపోలేరని వారు అన్నారు. డిసిసిబి బ్యాంకు మేనేజర్ రమేష్ మాట్లాడుతూ ప్రతిఒక్కరికి పదవి విరమణ తప్పదని ఆయన అన్నారు. చివరిగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ సంఘం సభ్యులు మరియు బ్యాంకు సిబ్బంది సహకారంతో ఈ స్థాయికి ఎదిగానని వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి అసిస్టెంట్ మేనేజర్ సరోజ, పిట్లం, చిన్న కొడుప గల్, కారేగమా సొసైటీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు ఎవరికి ముడుపులు అందించవద్దు

**– బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు వెల్లడి**



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 3 : తెలంగాణలో నూతనంగా సీ.ఎం .రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు జరిగిందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అందిస్తున్న కళ్యాణ్ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకాల నిధుల చెక్కులను ముఖ్యమంత్రి అన్ని నియోజకవర్గాలకు అందజేశారని బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తర్వాత బాల్కొండ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో బుధవారం రోజున కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో, మరియు తాజా మాజీ ప్రజాప్రతినిధుల సమక్షంలో పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు.

కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధి పొందిన మహిళలు నేరుగా చెక్కులను తీసుకోవాలని, బాల్కొండ నియోజకవర్గంలోఎవరైనా సరే, ఏ పార్టీకి చెందిన తాజా మాజీ ప్రజాప్రతినిధులు గాని, నాయకులు గాని, అధికారులు గాని లబ్ధిదారుల నుండి ముడుపులు అడిగితే తన దృష్టికి తీసుకొస్తే ముడుపులు తీసుకున్న వారిపై, ముడుపులు అడిగిన వారిపై చర్యలు తీసుకుంటానని, లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల నుండి ముడుపులు లేకుండా, మూడుపులు , పైరవీలకు తావు లేకుండా ప్రభుత్వ పథకాలు అందించడమే తన లక్ష్యమని, ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారులు సైతం ముడుపుల విషయం తన దృష్టికి తీసుకువచ్చి, ముడుపులు లేని, పైరవీలకు తావు ఇవ్వకుండా, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తనకు లబ్ధిదారులు సహకరిస్తే తాను మరింత తన వంతు నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆకాంక్ష మేరకు కృషి చేస్తానని బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి కోరారు.

# ఐదేళ్లలో గ్రామాలలో ప్రజలకు మంచి పాలన అందించాం

**– ఎంపీటీసీల పదవీ విరమణ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు.**
**– ఆత్మీయ సమ్మేళనం సమావేశం లో ఎంపీటీసీ సభ్యులు తెలిపారు.**
**– పదవి విరమణ సందర్భంగా ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులను పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖల అధికారులు ఘనంగా సన్మానించారు.**





తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 3: గడిచిన ఐదు సంవత్సరాలు సంతోషంగా గ్రామాలలో ప్రజలకు మంచి సుపారి పాలన అందించడం జరిగిందని రామాయంపేట మండల అధ్యక్షుడు నర్సింగ్ పేట బిక్షపతి తో పాటు మండలంలోని ఎంపీటీసీ సభ్యులు మాట్లాడుతూ తెలిపారు. బుధవారం రామాయంపేట మండల పరిషత్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఎంపీపీ బిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ బిక్షపతి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా అలుపెరుగని అభివృద్ధి చేయడం జరిగిందని ఆయన అన్నారు. నిధులు పుష్కలంగా రావడంతో అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. ఎంపీటీసీ సభ్యులకు సైతం గ్రామాలలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. తాము చేసిన పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిల్లులు రావడంలేదని వెంటనే బిల్లులు విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఎంపీపీ తో పాటు ఎంపీటీసీ సభ్యులను అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, మెమొంటో ఇచ్చి సన్మానం చేశారు. గడిచిన కాలాన్ని నెమరువేశారు. ఈ సందర్భంగా రామాయంపేట మండలంలో లక్ష్మాపూర్ తోనిగండ్ల ఎంపీటీసీ సభ్యుడు మల్లన్న గారి నాగులు ఒకే ఒక ఎంపీటీసీ సభ్యుడు కాంగ్రెస్ కావడంతో ఆయనను టీపీసీసీ కార్యదర్శి, టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్, ఓబిసి సెల్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, ఇంజనీర్ కుమార్, కుమార్ సాగర్, అల్లాడి వెంకటేశం, దోమకొండ వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రెండు విడుదలగా నాగులను సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపీపీ తో పాటు ఎంపీటీసీ సభ్యులను గ్రామ పంచాయతీ సెక్రటరీలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ఎంపీడీవో, కార్యాలయ సిబ్బంది సైతం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీల హక్కుల కల్పనలో నిర్లక్ష్యం వద్దు

**– జాతీయ ఎస్సి కమిషన్ సభ్యులు రామచందర్**




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,03 : రాజ్యాంగ పరంగా ఎస్సిలకు దక్కిన హక్కుల కల్పనలో అన్ని శాఖల అధికారులు నిర్లక్ష్యం వహించారదని జాతీయ ఎస్సి కమిషన్ సభ్యులు వి.రామచందర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో జాతీయ ఎస్సి కమిషన్ సభ్యులు రామచందర్ సమీక్ష నిర్వహించారు. అనంతరం పాత్రికేయులతో జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యులు వి.రాంచందర్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి ఎస్సీలకు రావాల్సిన హక్కులు వారికి అందుతున్నాయా లేదా పరిశీలించి సకాలంలో అందించాలని అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. ఎస్సీలకు కేటాయించిన అసైన్డ్ ల్యాండ్స్ పట్టాలు అందించే అవకాశం పై రెవెన్యూ శాఖ అధికారులతో చర్చించి తగిన ఆదేశాలు జారీ చేశామని, విదేశీ విద్యా పథకం, గురుకుల పాఠశాలలో ఎస్సి విద్యార్థులకు అందుతున్న భోజనం, వసతి సౌకర్యాల, బెస్ట్ అవైలబుల్ స్కూల్ పై రివ్యూ చేసామని తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో సకాలంలో పరిష్కరించాలని, వీటిపై పార్లమెంట్ 2018 లో 18 ఏ సెక్షన్ కింద ఎస్సీలు అందించిన ఫిర్యాదులకు వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి సంబంధిత నేరస్తులను అరెస్టు చేయాల్సి ఉంటుందని అన్నారు. అన్యాయం జరిగిన నిమ్న వర్గాల ప్రజలకు అండగా ఎస్సీ కమిషన్ ఉంటుందని, దీనిని ప్రజలంతా గమనించాలని అన్నారు. ఈ జిల్లాలో అన్ని ప్రభుత్వ డిపార్ట్మెంట్ స్కీములో వారీగా 15 రోజుల్లో తుది రిపోర్టు రాబోతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పొరేషన్ ఈడి రాజు కుమార్, జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లీ ఆర్డీవోలు మధు సుధన్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్ తహసిల్దార్లు జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు.తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలి



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: నారాయణపేట జిల్లా: నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో ఆర్టీఐ పిసి జిల్లా ఉపాధ్యక్షులు పంతిగి చిన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగెండ్ల వెంకటేష్ ముదిరాజ్ పాల్గొని ,మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు కలదు, సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కొరకు దరఖాస్తుదారులు వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, 30 రోజులు ఇవ్వవలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచిన ఎలాంటి సమాచారం ఇవ్వక పోతే, సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ వేసిన కూడా సమాచారం ఇవ్వట్లేదనీ, అలాగే సెక్షన్ 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదన్నారు, ప్రభుత్వం వెంటనే కమిషనర్లను నియమించాలని , సమాచార హక్కు చట్టం వచ్చి రెండు దశాబ్దాలు కావస్తున్నా ఇంకా చట్టం నిబంధనలపై అధికారులకు కనీస అవగాహన ఉండటం లేదు. సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట అసెంబ్లీ ఇంచార్జ్ కుర్మయ్య,గణేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# మన్ననూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 3): నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్యాధికారి సుధాకర్లాల్ అకస్మకంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా మన్ననూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలో అందుతున్న వైద్య సేవల అమలుపై జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా కె సుధాకర్ లాల్ పరిశీలించారు. అనంతరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా కె సుధాకర్ లాల్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని సబ్ సెంటర్లల్లో అందుతున్న సేవల ప్రగతి రికార్డులను పరిశీలించి, మరింత బాధ్యతతో పని చేయాలని వాతావరణ మార్పులవల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అన్ని గ్రామాలలో నీటి నిల్వ లేకుండా చూడాలని, ప్రతి ఒక్కరికి పరిసరాల పరిశుభ్రతపై అవగహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డి.పి.ఓ. రేణయ్య, స్థానిక వైద్య అధికారి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసిన రామాయంపేట మున్సిపాలిటీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా,, ప్రధాన ప్రతినిధి జులై 3: మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ బుధవారం కలెక్టర్ రాహుల్ రాజ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా మున్సిపాలిటీ కి గత ప్రభుత్వం 20 కోట్ల రూపాయలు మంజూరు చేయగా,10.8 కోట్ల రూపాయల టెండర్లు పనులు పూర్తయ్యాయని,మరో 9.2 కోట్ల పనులు టెండర్లు పూర్తి చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలోనే టెండర్లు పూర్తి చేస్తామని తెలిపారు.

# మెదక్ కలెక్టరేట్లో17 శాఖలతో ఈ ఆఫీస్ ప్రారంభం.

**– పారదర్శక పాలనకు ముందడుగు.**
**– ఆగస్టు 15 వరకు పూర్తిస్థాయిలో ఈ ఆఫీస్.**
**– అన్ని శాఖలకు డిజిటల్ లాగిన్**
**– పాస్ వర్డ్స్ కేటాయింపు.**
**– ప్రతి శాఖకు సంబంధించిన సమగ్ర సమాచారం ఈ ఆఫీసులో లభ్యం.**
**– ఈ ఆఫీస్ సమగ్ర నిర్వహణకు ఆయా శాఖల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు ద్వారా అవగాహన.**
**– ప్రభుత్వ పథకాల సంబంధించిన ప్రతి ఫైల్ స్కాన్ చేసిఈ ఆఫీసులో భద్రం.**
**– మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 3: ప్రతి ఫైలు ఈ ఆఫీసు ద్వారా సంబంధిత అధికారి డిజిటల్ సంతకంతో తనకు పంపించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో కలెక్టర్ కార్యాలయంలో ఈ ఆఫీస్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శక పాలన దిశగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు.ఇక నుంచి ప్రతి ఫైలు మాన్యువల్ గా స్వీకరించడం జరగదని ఈ ఆఫీస్ ద్వారా రావాలని అన్నారు.ఈ ఆఫీసులోసంబంధిత శాఖల అధికారుల డిజిటల్ సంతకంతోపాటు జిల్లా కలెక్టర్ సంతకం ఉంటుందని క్షణాల వ్యవధిలో పరిష్కరించడం జరుగుతుందని,చెప్పారు. ప్రతి శాఖకు సంబంధించిన ఫైల్స్ఈ ఆఫీసులో స్కాన్ చేసి భద్రపరచడమే కాకుండా వారి వారి శాఖలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఈ ఆఫీసులో పొందుపరచడం జరుగుతుందని ఏ అధికారి ట్రాన్స్ఫర్ అయినా కూడావచ్చే కొత్త అధికారికి వారి శాఖకు సంబంధించిన ఫైల్స్ ఈ ఆఫీసులో చూసుకొని పరిపాలన సులభతరం అవుతుందని చెప్పారు. ఈ ఆఫీస్ విధానంపై పలుమార్లు వివిధ శాఖల సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని మరల ఒకసారి అందరికీ శిక్షణ ఇస్తున్నామనిచెప్పారు.రెవిన్యూ వ్యవసాయ విభాగం,బీసీ వెల్ఫేర్ ఎస్సీ వెల్ఫేర్ సిపిఓ, సివిల్ సప్లై, ఎడ్యుకేషన్, మత్య శాఖ, ఉద్యానవన సెరికల్చర్ ,మెడికల్ మైనార్టీ, పంచాయతీరాజ్ డిఆర్డిఓ, స్త్రీ శిశు సంక్షేమం, జిఎం ఇండస్ట్రీస్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ భాగం, ఫారెస్ట్ వెటర్నరీసంబంధించినశాఖలకు సంబంధించిన ఈ ఆఫీస్ ప్రారంభించబడిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్,సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన

**– మాజీమంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జూలై 3: నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండల కేంద్రం తోపాటు మండలంలోని పలు గ్రామాలలో బుధవారం రోజున పలు బాధిత కుటుంబాలను మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు. వేల్పూర్ మండలం కేంద్రానికి చెందిన కుంట గంగాధర్ అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులను సందర్శించి పరామర్శించారు. వేల్పూర్ గ్రామానికి చెందిన నర్సాపూర్ మల్లయ్య కాలం చేయడంతో వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. గుండ్ల శ్యామ్ సుందర్ పెరాలసిస్ తో బాధపడుతూ ఉండడంతో వారి కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. వేల్పూర్ మండలంలోని కుక్కునూరు గ్రామానికి చెందిన బి.ఆర్ ఎస్. పార్టీ నాయకులు బుల్లెట్ రాజేశ్వర్ తండ్రి మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు. వేల్పూర్ మండలంలోని పడగల్ గ్రామానికి చెందిన బిజెపి నాయకులు గాజపల్లి రమేష్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను సందర్శించి మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పరమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వేల్పూర్ మాజీ సర్పంచ్, పలువురు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చందాపూర్ గ్రామంలో పల్లె దవాఖాన కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా వైద్యాధికారి.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి,(జులై 3): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ఎమ్మెల్యే వంశికృష్ణ నిద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చందాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖన కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా కె సుధాకర్ లాల్ తో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.కె. సుధాకర్ లాల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధ్వర్యంలో అచ్చంపేట మండలం సిద్దపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అందిస్తున్న వైద్య సేవలను వివరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎమ్.ఎచ్.ఓ. డా. తారసింగ్, స్థానిక మెడికల్ ఆఫీసర్,వైద్య అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో రెడ్ క్రాస్ ముందంజు జిల్లా కలెక్టర్.

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 3: బుధవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్,అజయ్ మిశ్రా, సభ్యులు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో సమావేశం అయ్యారు రెడ్ క్రాస్ కార్యకలాపాలపై ,రెడ్ క్రాస్ చైర్మన్ జిల్లా కలెక్టర్ తో చర్చించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా మాట్లాడుతూసేవా కార్యక్ర మాల్లో రెడ్ క్రాస్ సంస్థ ముందు వరసలో దూసుకు పోతుందని ప్రసుతము 57 వేల సభ్యులున్న రెడ్ క్రాస్ బీద కుటుంబాలకు ఆర్థిక సహాయము అందిస్తుందన్నారు. జిల్లా'కమిటి తో ప్రత్యేక సమావేశమై భవిష్యత్తులో చేపట్టాల్సిన సేవా కార్యక్రమాల పైన విస్తృత చర్చ జరిపారు. ఉచిత వైద్య సదుపాయం పై ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు/ ఆసుపత్రులు, 8 రక్త నిధి కేంద్రాలు, 157 సిబ్బంది తో నడుస్తున్నాయని అన్నారు. తల సేమియా రోగులకు ఆరోగ్యశ్రీ రెడ్ క్రాస్ ఉచిత పరీక్షలు మందులను అందజేయటమే కాక భోజన వసతి



కల్పిస్తున్నామన్నారు ప్రభుత్వ పరంగా కొంత ఆర్థిక సాయం అందుతున్నమరింతగా నిధులు సమకూరుస్తే ఆసుపత్రుల సంఖ్య పెంచి బీద రోగులకు మరింత వైద్యం ఉచితంగా అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా చైర్మన్ లైన్స్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి,రాష్ట్ర మేనేజ్మెంట్ సభ్యులు సింగం శ్రీనివాస్ రావు,యాదగిరి,డిజి శ్రీనివాస్ శర్మ, కైలాసం,దామోదర్ రావు,మద్దెల సత్యనారాయణ,శేష చారి,ప్రభు రెడ్డి సుజాత, భాగ్యరేఖతదితరులు పాల్గొన్నారు.

## బాలకార్మిక వ్యవస్థ, బానిసత్వం నుండి విముక్తి ..

**- బాలకార్మిక వ్యవస్థ నిర్మూలననే మా ధ్యేయం..**
**- సీపీ తరుణ్ జోషి, ఐపీఎస్**

మేడ్చల్ మల్కాజిగిరి / కమీషనరేట్ జూలై 3 (తెలంగాణ కెరటం): బాల్యంలో పిల్లలు సంతోషంగా చదువుకుంటూ, ఆటపాటలతో గడపవలసిన జీవనం, బాలకార్మిక వ్యవస్థను పూర్తిస్థాయిలో నిర్మూలించాల్సిన అవసరం ఉందని రాచకొండ కమిషనర్ శ్రీ తరుణ్ జోషి ఐపీఎస్ అన్నారు.. నేరెడ్ మెట్ లోని రాచకొండ కమీషనరేట్ కార్యాలయంలో ఆపరేషన్ ముస్కాన్ పదో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తప్పిపోయిన పిల్లలను గుర్తించడం మరియు భిక్షాటన, బాలకార్మికులు, మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరీ మొదలైనవాటిలో నిమగ్నమైన వారిని రక్షించే లక్ష్యంతో చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-10 పనితీరుపై చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమాజంలో బాలకార్మిక వ్యవస్థ ఒక వ్యాధిలాగా మారిందని, అది ఎంతో మంది అమాయక పిల్లల బాల్యాన్ని నాశనం చేస్తోందని పేర్కొన్నారు. ప్రధానంగా తల్లిదండ్రుల పేదరికం వల్ల పిల్లలు వెట్టిచాకిరీ కోరల్లో చిక్కుకుని తమ బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా, తమ పిల్లలను మాత్రం వెట్టిచాకిరీ కూపంలోకి నెట్టకూడదని, పిల్లల చదువు కోసం ప్రభుత్వం ఉచితంగా ఎన్నో కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెట్టి చాకిరీ నిర్మూలనలో ప్రజా భాగస్వామ్యం ఉండాలని, ప్రజలు కూడా దాన్ని తమ నైతిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఆపరేషన్ ముస్కాన్-10" ద్వారా నిరాశ్రయులైన పిల్లలను మరియు భిక్షాటనలో చిక్కుకున్న పిల్లలు మరియు




బాల కార్మికులను బలవంతంగా రక్షించడం మరియు పునరావాసం కల్పించడం లక్ష్యంగా 1 జూలై 2024 నుండి 31 జూలై 2024 వరకు ప్రత్యేక డ్రైవ్ చేపడతామన్నారు. వివిధ కారణాల వల్ల వారి కుటుంబాల నుండి విడిపోయిన లేదా తప్పిపోయిన పిల్లలను గుర్తించడానికి దర్పన్ అనే ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్వేర్ అప్లికేషన్ను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ, ఉమెన్ సేఫ్టీ, ఉషా విశ్వనాథ్, ఏసిపి వెంకటేశం, రంగారెడ్డి జిల్లా సంక్షేమ అధికారిణి పద్మజా రమణి, మేడ్చల్ జిల్లా సంక్షేమ అధికారి శ్రీ కృష్ణా రెడ్డి, రంగారెడ్డి జిల్లా సిడబ్ల్యుసి చైర్ పర్సన్ శ్రీ నరేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా సిడబ్ల్యుసి చైర్ పర్సన్ శ్రీ రాజా రెడ్డి, యాదాద్రి సిడబ్ల్యుసి చైర్ పర్సన్ శ్రీమతి జయశ్రీ, మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రఘునాథ్ స్వామి, మేడ్చల్ %డ% యాదాద్రి జిల్లాల డి.సి.పి.ఓ. లు ఇంతియాజ్, సైదులు, బాలరక్ష భవన్ అధికారులు, కార్మికశాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, బచపన్ బచావో ఆందోళన్ ప్రతినిధి వెంకటేశ్వర్లు, చైల్డ్ లైన్ అధికారులు మరియు ఇతర రాచకొండ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ విద్యార్థుల ఏక రూప దుస్తుల పరిశీలించిన అధికారులు

తెలంగాణ కెరటం, జూలై 03, మందమర్రి: అంగన్వాడి విద్యార్థిని విద్యార్థులకు అందించనున్న ఏకరూప దుస్తులను జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఎస్. కిషన్, ఐ.సి.డి.ఎస్ పి.డి చిన్నయ్య, వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్ లు పరిశీలించారు. బుధవారం పట్టణంలోని శ్రీపతి నగర్ లో గల అంగన్వాడి సెంటర్ లో విద్యార్థులకు నూతనంగా అందజేయనున్న ఏకరూప దుస్తులను విద్యార్థులకి ధరింపజేసి చూశారు. ఈ సందర్భంగా డి.అర్.డి.ఏ జిల్లా అధికారి ఎస్. కిషన్ మాట్లాడుతూ అంగన్వాడిలో చదువుతున్న మూడు నుండి నాలుగు సంవత్సరాలు, నాలుగు నుండి ఐదు సంవత్సరాల విద్యార్థిని విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. చిన్నారులు ధరించిన దుస్తులను పరిశీలించి సంతృప్తి చెందారు. ఐ.సి.డి.ఎస్ పి.డి చిన్నయ్య మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ లో చదువుతున్న



పిల్లలకు పౌష్టికాహారంతో పాటు ఈసంవత్సరం నుండి విద్యార్థులకు ప్రభుత్వం ఏక రూప దుస్తులను అందిస్తున్నదని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ సి.డి.పి.ఓ విజయలక్ష్మి, సూపర్ వైజర్ స్వప్న, టీచర్లు ఎం. శ్రీమతి, టి. భాగ్యలక్ష్మీ, బి. సునీత, ఆయా రేవతి లు పాల్గొన్నారు.

## మీ సేవలు చిరస్మరణీయం

**- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగులో అడుగై పనిచేసిన మీ కృషి మరువలేనిది**
**- ఉద్యమాలు, ప్రజా పోరాటాలు దుబ్బాక గులాబీ శ్రేణులకు కొత్త కావు**
**- ప్రభుత్వం ఏర్పాటు చేసి ఏడునెలలు అవుతున్న గ్రామ పంచాయతీలు ఆగమాగం అవుతున్నాయి**
**- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు**
**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు -దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,**

దుబ్బాక:జూలై03,(తెలంగాణ కెరటం): ఐదు ఎండ్లు కష్టపడి పనిచేసిన మీ అందరిని గౌరవించి ఈ సభ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన మాజీ మంత్రి హరీష్ రావు. సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో బుధవారం రోజున బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, జెడ్పి ఛైర్మన్ రోజాశర్మ, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తదితరులు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ, ప్రజల మనుషులకు ఎప్పుడు కూడా వీరమణ ఉండదన్నారు. ఓటమి తరువాత మళ్ళీ గెలుపు వస్తదన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసి ఏడునెలలు అవుతున్న గ్రామ పంచాయతీలు ఆగమాగం అవుతున్నాయని,వంట మనుషులకు జితాలు లేవన్నారు. పాలన గాలికి వదిలేశారని,ప్రతిపక్షాలు మీద కుట్రలు తప్ప మరేమి లేదన్నారు. ఇప్పటివరకు రైతు బంధు ఇవ్వలేదని,ఇంట్లో ఇందరికి పెన్షన్ ఇస్తానని ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. మే, జూన్ ల పెన్షన్ ఎగొట్టారని,పక్క రాష్ట్రం వారు పెన్షన్ ఇచ్చారు. మరి



మీకు ఎందుకు చాత కావడం లేదని ప్రభుత్వన్ని ప్రశ్నించారు. కరెంట్ కట్, కళ్యాణ లక్ష్మి చెక్కులు రావడం లేదన్నారు. జిల్లాలో 3%శాతం కూడా వరి నాట్లు వెయ్యలేదని,రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని. ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటామన్నారు. ఎన్నికలు రాక తప్పదు బిఆరెస్ పార్టీ గేలేవాకపోదు అన్నారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ, పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇప్పటివరకు ఇవ్వడం లేదన్నారు. ఉద్యగులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేదిస్తున్నదని,మీకు పాలన చేతకాకనే పాలనను గాలికి వదిలేశారు అని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మీ హాయంలోనే గ్రామాల్లో ఇంటింటికి చెత్త సేకరణ, డంపింగ్ షేడ్, క్రీడా మైదానాలు, నర్సరీలు, పార్కులు, ట్రాక్టర్, ట్యాంకర్ తదితర అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులుగా మీరు 5 ఏళ్ల పాటు అలుపెరుగని సేవ చేశారు. మీ సేవ మరువలేనిదాని అన్నారు. ఊర్లో ఎవరికి ఆపద వొచ్చినా మీరే ముందుండే వారు. పదవి ఉన్నా లేకున్నా, సేవా దృక్పథం కొనసాగించాలన్నారు. భవిష్యత్ లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని కోరారు. ఎమ్మెల్యే అయినప్పటి నుండి 8 మాసాలుగా ఒక్క అభివృద్ధి కార్యక్రమానికి కొబ్బరికాయ కొట్టలేదని, ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. ఉద్యమాలు, ప్రజా పోరాటాలు దుబ్బాక గులాబీ శ్రేణులకు కొత్త కావని, ప్రజలతో కలిసి ముందుకు సాగుదామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మున్సిపల్ చైర్మన్ గన్నే వనిత భూమిరెడ్డి, సీనియర్ నాయకులు భూ0పల్లి మనోహర్ రావు, వెంకట నర్సింహారెడ్డి, రొట్టె రాజమౌళి పంతులు, సోలిపేట సతీష్ రెడ్డి లతో పాటు జడ్పీటిసి లు, ఎంపీపీ లు, సొసైటీ చైర్మన్ లు, ఎంపీటీసీలు, మాజీ మార్కెట్,





రైతు బంధు అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల, అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీపీ,ఎంపీటీసీల వీడ్కోలు సభ





(తెలంగాణ కెరటం) కొత్తూరు మండల ప్రతినిధి జులై 03: కొత్తూరు మండల ఎంపీపీ, ఎంపీటీసీల పదవి వీడ్కోలు సన్మాన కార్యక్రమం బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ పిన్నిటి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,హాజరై మొదట మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలు వేసిన అనంతరం ఎంపీపీ పిన్నిటి మధుసూదన్ రెడ్డిని , ఎంపీటీసీలతో పాటు, ప్రజాప్రతినిధులను శాలువా పూలమలలతో ఘనంగా సన్మానించారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ్ పదవి విరమణ కేవలం తాత్కాలికమేనని, ప్రజాసేవకు కాదని అన్నారు. పదవీ కాలం ముగిసినా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై అధికారులకు సూచనలు, సలహాలు ఇవ్వాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ ని, ఎంపీటీసీ లను ప్రజాప్రతినిధులను మీడియా మిత్రులను ఎంపీపీ శాలువాతో సన్మానించి జ్ఞాపిక ను అందజేశారు. ఎంపీపీ పిన్నిటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ్ముందుగా తనని గెలిపించిన మల్లాపూర్ గ్రామ ప్రజలకు ధన్యవాదాలు గడిచిన ఐదు సంవత్సరాలు సంతోషంగా గ్రామాలలో ప్రజలకు మంచి సుపరిపాలన అందించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు,కాంగ్రెస్ నాయకులు, ఎంపీడీవో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన అంగన్వాడీ ఏఐటియూసి రాష్ట్ర నాయకులు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,03 : తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియూసి రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో సిపిఐ మాజీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి నాయకత్వంలో బుధవారం మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం సమర్పించినట్లు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోషియేషన్ ఏఐటీయూసి రాష్ట్రసమితి అధ్యక్షురాలు సాయిశ్వరి తెలిపారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క టీచర్స్ కు రెండు లక్షలు, ఆయాకు లక్ష రూపాయలు చెల్లిస్తామని ముఖ్యమంత్రి అనుమతితో ఫైనాన్స్ శాఖకు పంపించినట్లు తెలిపారు.

అసెంబ్లీలో ప్రకటించిన ప్రకారం టీచర్ కు 18 వేల రూపాయలు ఆయాకు కూడా వేతనాలు పెంచుతామని, తప్పకుండా ఇంప్లిమెంటేషన్ చేస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఇది ఏఐటీయూసీ యొక్క పోరాట ఫలితమేనని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోషియేషన్ ఏఐటీయూసి రాష్ట్రసమితి అధ్యక్షురాలు సాయిశ్వరి అన్నారు.

## ఐఐటి కి బేగంపేట్ పాఠశాలకు చెందిన విద్యార్థుల ఎన్నిక

తెలంగాణ కెరటం: రాయపోల్ ప్రతినిధి: జులై 3: ఐఐఐటి బాసర రాజీవ్ గాంధీ సాంకేతిక విశ్వవిద్యాలయముకుహా రాయపోల్ మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఒగ్గు పవన్ కుమార్, ఎర్పుల దీక్షితహా ఎంపికయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండలం బేగంపేట పాఠశాలకు చెందిన ఒగ్గు పవన్ కుమార్, ఏర్పుల దీక్షిత ఇద్దరు విద్యార్థులకు ఐఐఐటి బాసరలో సీటు రావడం మాకు ఎంతో గర్వ కారణమన్నారు. మా పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు ఐఐఐటికి ఎన్నికకావడం మా ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషి ఫలితంగానే సాధ్యం అయిందన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యను బోధించడం జరుగుతుందని, ఇలాంటి మట్టిలో మాణిక్యాలను వెలికితీసే ఘనత ప్రభుత్వ ఉపాధ్యాయులకు సాధ్యం అవుతుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో కూడా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఫలితాలు రావడమే దీనికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన సన్న బియ్యంతో భోజనం పెడుతూ, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు చేత విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు.



మా పాఠశాలలో చదివిన ఒగ్గు పవన్ కుమార్, ఏర్పుల దీక్షిత ఇద్దరు విద్యార్థులు ఐఐఐటి సీటు సంపాదించి, మా పాఠశాలకు, గ్రామానికి వారి తల్లిదండ్రులకు ఎంతో గొప్ప పేరు ప్రఖ్యాతులు తెచ్చినందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం తరపున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు.

## దండోరా జనజాతర కరపత్రం విడుదల చేసిన ఎమ్మెల్యే.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 3): ఎమ్మార్పీఎస్ పుట్టిన గడ్డ ఈదుమూడిలో మాదిగల జన జాతర నిర్వహించనున్నట్లు నాగర్కర్నూల్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బరపటి సురేష్ ఆధ్వర్యంలో బుధవారం నల్లమల్ల ముద్దుబిడ్డ మాదిగల పక్షపాతి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో మాదిగల జనజాతర కరపత్రం విడుదల చేశారు, మాదిగల చిన్న జాతరకు ముద్దుబిడ్డ మన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ని గౌరవంగా ఆహ్వానించారు, 30 సంవత్సరాల ఎంఆర్పిఎస్ సామాజిక ఉద్యమ చరిత్రలో అన్ని కుల సంఘాలకు ఆదర్శంగా ఎమ్మార్పీఎస్ పోరాటం చేసిన విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు .ఎమ్మార్పీఎస్ సామాజిక ఉద్యమం అని ఇది అందరి సమస్యలపై పోరాటం జరిపిందని అన్నారు. డాక్టర్ వంశీకృష్ణ అచ్చంపేటలోని మాదిగలకు ఉన్నత స్థానం ఇచ్చారని మాదిగల అభివృద్ధి కోసం పని చేస్తున్నారని కొనియాడారు. అనంతరం బల్మూరు మండల కేంద్రంలోని మాదిగ దండోరా నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కరపత్ర విడుదల చేశారు.

## ఏడుపాయల ఈఓ ను సన్మానించిన చైర్మన్ బాలాగౌడ్



తెలంగాణ కెరటం. ఉమ్మడి మెదక్ జిల్లా. ప్రధాన ప్రతినిధి జులై3: ఏడుపాయల వనదుర్గాభవాని మాత అమ్మవారి ఆలయ ఈవోగా నియామకమై బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా బుధవారం ఈఓ డి కృష్ణ ప్రసాద్ ను ఏడుపాయల ఆలయ పాలక మండలి చైర్మన్ [redacted]

## ఆత్మీయ సన్మాన సమావేశంలో






తెలంగాణ కెరటం : జులై 03: కౌటాల మండలంలోని ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారుల సహకారంతో మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామని ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ అన్నారు. బుధవారం ఆయన అధ్యక్షతన మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతు గత 5 సంవత్సరాలుగా మండల అధికారులు అందరు ప్రత్యక్షంగా, పరోక్షంగా అన్ని విధాల అభివృద్ధి చెందెందుకు ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అందించారన్నారు. జిల్లాలోనే కౌటాల మండలాన్ని ఒక ప్రత్యేక మండలంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారం ఉందన్నారు. ప్రజలకు అవసరమగు అన్ని సౌకర్యాల కల్పన, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర వేసేందుకు, అభివృద్ధి చేసేందుకు ప్రజలతో మమేకమై సేవలందించిన అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సహకారంతో మండలాన్ని అన్ని రంగాలో అభివృద్ధి చేసాం. జిల్లాలోనే కౌటాల అంటే ప్రత్యేకంగా గుర్తింపు వచ్చేల చేయడం జరిగింది. ఎక్కడ లేని విధంగా చెత్త నుండి సంపదను తయారు చేసిన ఘనత కౌటాల మండలానికే చెందుతుంది. గడిచిన 5 సంవత్సరాలలో మండలంలోని గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలంతా గుర్తు ఉంచుకుంటారన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు సహకారం అందించిన అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రజలందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు..

**జిల్లాకే ఆదర్శం కౌటాల.. : డిఆర్డిఓ సురేందర్..**

కొమురం భీం జిల్లాకు ఆదర్శంగ కౌటాల మండలంగా ఉందనడానికి ఎలాంటి సందేహం లేదని డిఆర్డిఓ సురేందర్ అన్నారు.

బుధవారం మండల కేంద్రంలోని జగదాంబ ఫంక్షన్ హాలులో కౌటాల మండల ఎంపీపీ, జడ్పీటిసి, ఎంపిటిసి లకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు ఇంత మారుమూల ప్రాంతం అయి నప్పటికి ప్రజా ప్రతినిధుల కృషి, అధికారుల సహకారంతో మండలం అన్ని రంగాల్లో ముందుంది. ప్రభుత్వ పథకాలు ఏవి వచ్చిన దాని టార్గెట్ చేరడానికి మండలం ముందుంటుంది. అందుకు ప్రజా ప్రతినిధుల సహకారం ఎంతో ఉంది. ప్రజా ప్రతినిధుల సహకారం లేనిదే మా అధికారులు ఎంతటి పనిని కూడ పూర్తి చేయలేరు. దానికి తోడు కౌటాల మండలంలోని అన్ని గ్రామాల ప్రజల సహకారం చాలా బాగుంటుంది. ఎంపీపీ విశ్వనాథ్ మండల అభివృద్ధి పనుల కోసం నాతో చాలా సార్లు మాట్లాడారు. దానికి మా వంతు సహకారం అందించాం. ఎంపిటిసిలకు అన్ని శాఖల అధికారులతో సంబందం ఉంటుంది. కాబట్టి గ్రామాల అభివృద్ధిలో ఎంపీటీసీలు చాలా బాగా పనిచేసారు. 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కౌటాల మండల ఎంపీపీ, ఎంపిటిసిలు, జడ్పిటిసీ లకు తన వంతు అభినందనలు తెలిపారు. అనంతరం ఎంపీపీ, జడ్పీటిసి, ఎంపిటిసి, కో ఆప్షన్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ సిద్దల దేవయ్య, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొమురం మాంతయ్య, డిఎల్పిఓ ఖమర్ హుస్సేన్, ఎంపిడిఓ అబ్దుల్ నస్రుల్ల ఖాన్, ఎంపిఓ మహేందర్ రెడ్డి, ఏపిఓ పూర్ణిమ, ఏపిఎం ముక్తేశ్వర్,అన్ని గ్రామాల కార్యదర్శుల పాల్గొన్నారు.

# వచ్చే సంవత్సరం బ్యాంకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి.








తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూలై 3: ప్రాధాన్యతా రంగానికి బ్యాంకులు వచ్చే సంవత్సరం పూర్తి లక్ష్యాలు సాధించడానికి చిత్తశుద్ధితో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.స్వయం సహాయక సంఘాల రుణాలు అందించడంలో అనుకున్న లక్ష్యాలు సాధించడం అభినందనీయం కలెక్టర్ కలెక్టర్ సమావేశ హాలులో డీసీసీ/ డిఎల్ ఆర్సిజిల్లా కలెక్టర్ అధ్యక్షతన రివ్యూ సమావేశంబుధవారం సమీకృత జిల్లా కలెక్టర్ సమావేశాలు లో బ్యాంకు లింకేజీకి ఉన్న ప్రభుత్వ పథకాలపై బ్యాంకు కంట్రోలర్స్, సంబంధిత శాఖల అధికారో డిఎల్- ఆర్సి సమావేశం సమావేశం నిర్వహించారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి ( 5,351 ) కోట్ల రూపాయలతో జిల్లా వార్షిక రుణప్రణాళికను నిర్ణయిస్తూ జిల్లా వార్షిక రుణప్రణాళికను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆవిష్కరించారు. సందర్భంగా( 5,351)కోట్ల రూపాయలతో వార్షిక రుణప్రణాళిక విడుదల చేస్తూ దానిలో ప్రాధాన్యత రంగానికి అత్యధికంగా 4,550 కోట్లు మరియు అప్రాధాన్యతా రంగానికి 802 కోట్ల రూపాయలను కేటాయించారు. ప్రాధాన్యత రంగాలైన వ్యవసాయ రంగానికి 3,166కోట్లు కేటాయించగా వ్యాపార రంగానికి 1250 కోట్లు, విద్యా రుణాలకు మరియు గృహ నిర్మాణానికి 133 కోట్లుగా ప్రణాళిక సిద్ధం చేసి బ్యాంకుల వారీగా లక్ష్యాలను నిర్దేశించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వార్షిక రుణప్రణాళిక లో అత్యధిక భాగం ప్రాధాన్యత రంగాలైన వ్యవసాయానికి కేటాయించడం జరిగిందని, సకాలంలో అర్హులైన రైతులందరికీ పంట రుణాలను అందించేలా బ్యాంకర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. లబ్ధిదారుల నుండి బ్యాంకు రుణాల రికవరీ శాతం పెరిగితే అనుకున్న లక్ష్యాలను సాధ్యమైనంత తొందరలో పూర్తి చేయవచ్చని తెలిపారు. బ్యాంకులు గత సంవత్సరం టార్గెట్ లో పంట రుణాలను అందించి నిర్దేశిత లక్ష్యాంలో 76.06 శాతం సాధించడం జరిగింది వంద శాతం లక్ష్యాన్ని సాధించడానికి కష్టపడే తత్వం అలవాటు చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పథకాలలో బ్యాంకు లింకేజీ ఉన్న వాటిలో పెండింగ్లో ఉన్న వాటిని వెంటనే గ్రౌండ్ చేయాలని బ్యాంకర్స్ ని ఆదేశించారు .అంతకుముందు లీడ్ బ్యాంకు మేనేజర్ వి నసింహమూర్తి వివిధ బ్యాంకుల ద్వారా నిర్దేశించిన లక్ష్యాలు వాటి కనుగుణంగా సాధించిన ప్రగతి గురించి వివరించడం జరిగింది ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, డిడిఎం, నాబార్డ్ కృష్ణ తేజ,ఆర్బిఐ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పల్లవి,ఎస్బిఐ ఏ.జీఎం అరుణ్ జ్యోతి,యు బి ఐ నుంచి వీర రాఘవ,ఏపీ.జీవీబీ ఉదయ్ కిరణ్ కంట్రోలర్స్,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలు మళ్ళీ అవకాశం కలిపిస్తే మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

- గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపన
- తాజా మాజీ ఎంపీటీసీ లక్ష్మీ నారా గౌడ్



దుబ్బాక:జులై 03,(తెలంగాణ కెరటం): రగోత్తంపల్లి,ఆకారం,గోసన్ పల్లి గ్రామ ప్రజలు మమ్మల్ని ఆదరించి నమ్మకంతో ఓటు వేసి గెలిపించి ఈ ఐదు సంవత్సరాలు వారికి సేవ చేసే భాగ్యము కల్పించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని తాజా మాజీ ఎంపీటీసీ లక్ష్మీ నారా గౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలోని బుధవారం రోజున కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో మాజీమంత్రి హరీష్ రావు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా సన్మానం చేయడం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు. మాకు ఈ ఐదు సంవత్సరాలలో ప్రజా ప్రతినిధులు జెడ్పిటిసి ,ఎంపీపీ అధికారులు ,మాకు సాయ సహకారాలు అందించినందుకు ఈ ఐదు సంవత్సరాలు మా గ్రామాలల్లో మేము అభివృద్ధి చేయగలిగమన్నారు.

# రైతు భరోసా పై అభిప్రాయ సేకరణ




తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జూన్ 03: చిగురుమామిడి రైతు వేదికలో బుధవారం సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి అధ్యక్షతన జిల్లా సహకార అధికారి సీనియర్ ఇన్స్పెక్టర్ వి నిర్మల పర్యవేక్షణలో రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు రైతుల నుండి అభిప్రాయాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు వారి వారి అభిప్రాయాలను తెలియజేశారు. గతంలో ఇచ్చిన రైతుబంధు వలన సన్న చిన్న కారు రైతులకు ఎలాంటి ప్రయోజనం జరగలేదని పెద్ద రైతులే బాగుపడ్డారని... సన్న చిన్న కారు రైతులకు పెట్టుబడి సహాయాన్ని పెంచాలన్నారు. మరికొందరు రైతులు గతంలో గుట్టలు, వెంచర్లు, వ్యవసాయేతర భూములకు రైతుబంధు ఇచ్చారని... ఈ ప్రభుత్వం ఇస్తున్న రైతు భరోసాలలో వారికి అవకాశం కల్పించవద్దన్నారు. అలాగే కొందరు రైతులు 10 ఎకరాల లోపు ఉన్న రైతులకు రైతు భరోసాను వర్తింపజేయాలని తెలిపారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ... రైతుల నుండి సేకరించిన అభిప్రాయాలను పై అధికారులకు తెలుపుతామన్నారు. సాగు చేసే రైతులకు రైతు భరోసా వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రంజిత్ రెడ్డి, వైస్ చైర్మన్ కర్వేద మహేందర్ రెడ్డి, డైరెక్టర్లు చాడ శ్రీధర్ రెడ్డి, చిట్టుమల్ల శ్రీనివాస్, ముద్ర కోలా రాజయ్య, కూతురు శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాసరెడ్డిని సన్మానించిన చిగురుమామిడి ప్రెస్ క్లబ్ సభ్యులు .




తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జూన్ 03: చిగురుమామిడి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం నాడు ఎంపిపి,జెడ్పీటీసీ, ఎంపీటీసీ ల పదవి విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిగురుమామిడి ప్రెస్ క్లబ్ సభ్యులు ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డిని శాలువా మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజాసేవలో భాగంగా తమకు ఐదు సంవత్సరాలు పాత్రికేయులు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టులను ఎంపీపీ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఇల్లు కూలి చనిపోయిన కుటుంబానికి ప్రభుత్వం వెంటనే 50 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా

- డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలి.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 3): బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ) ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ మండలం, వనపట్ల గ్రామాన్ని బుధవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ మాట్లాడుతూ గత 2 రోజుల క్రితం కురిసిన వర్షాలకు వనపట్ల గ్రామంలో ఇల్లు కూలి ఓకె కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు చనిపోవడం బాధాకరం అన్నారు. పేదరికం వల్ల సమాజంలోని వ్యక్తులు అకాల మరణం చెందడం శోచనీయం అన్నారు. స్వాతంత్రం వచ్చి 75సం.రాలు అవుతున్న పాలక ప్రభుత్వాలు పేదరికాన్ని రూపుమాపక పోవడం దుర్మార్గం అనీ విమర్శించారు. పాలకులకు ఏమో ఫామ్ హౌస్ లు, పాలితులకు ఏమో మట్టి మిద్దెలు ఆ అనీ ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు అంటూ అధికార మార్పిడి నిరంతరం జరుగుతున్న - పేద ప్రజల బ్రతుకుల్లో మార్పులు రాకపోవడం హేయనియం అనీ తెలిపారు. ఓట్ల సమయంలో పేద ప్రజలను ప్రలోభాలకు గురిచేసి ఓట్లు వేయించుకుని, తదనంతరం పేద ప్రజలని మర్చిపోవడం దోపిడి పార్టీల నాయకులకే చెల్లిందన్నారు. వనపట్ల, గన్యాగుల, నాగర్ కర్నూల్ లో గల డబుల్ బెడ్ రూమ్ లను పూర్తి చేసి వెంటనే, అర్హులైన పేద ప్రజలకు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ఐనా గృహలక్ష్మి పథకం కింద 5లక్షల రూపాయలను ఇల్లు లేని నిరుపేదలకు వర్షాకాలం పూర్తి కాకముందే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మట్టి మిద్దెల్లో ఉన్న పేద కుటుంబాలకు గ్రామాల్లో ప్రత్యేక పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. తదనంతరం గొడుగు బాలస్వామి గారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, నాగర్ కర్నూల్ మండల అధ్యక్షులు వెంకటేష్, మండల నాయకులు మడుపు నాగేష్ (నల్లవెల్లి గ్రామ మాజీ డిప్యూటి సర్పంచ్) మరియు బివిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన సిడితల వీరగల్లు విగ్రహాన్ని గుర్తించిన

తెలంగాణ కెరటం: రాయపోల్ ప్రతినిధి: జులై 3: సిద్దిపేట జిల్లాలోని రాయపోల్ మండల కేంద్రం ఒక పురాతన నగరం. ఈ గ్రామంలోని గణపతి దేవాలయం దగ్గర కొన్ని విరిగిన వీరగల్లు విగ్రహాలు ఉన్నాయి. వాటిలో చాళుక్య, రాష్ట్రకూటుల కాలానికి చెందిన శిల్పాలు ఉన్నాయి. వాటిలో ఒకహా ప్రత్యేకమైన వీరగల్లు శిల్పాన్ని కొత్త తెలంగాణ చరిత్ర బృందం పరిశోధకుడు కొలిపాక శ్రీనివాస్ గుర్తించాడు. ఈ శిల్పం ఆత్మాహుతి వీరగల్లు. ఇలాంటి శిల్పాన్ని సిడితల వీరగల్లు అంటారు. రెండంతస్తులున్న ఈ వీరగల్లులోని మొదటి అంతస్తులోహా ఒకహా వీరుడు కూర్చుని ఉన్నాడు. ఆయనహాహా పట్టుకున్న పరికరమేదో అస్పష్టంగా వుంది. వీరుని నడినెత్తిన కొప్పు ఉంది. వంచిన వెదురుగడకుహా తల తెగి స్పష్టంగా కనిపిస్తుంది. అంజలిపట్టిన వీరుడు ఆసనస్థితిలో కూర్చుని ఉన్నాడు. ఆత్మాహుతి చేసుకున్న వీరున్ని దేవలోకానికి తీసుకునిపోతున్న ఇద్దరు చామరధారిణులైన అమరాంగనలు పై అంతస్తులో కనిపిస్తున్నారు. ఇటువంటిహా శిల్పాన్ని సిడితల వీరగల్లు అంటారు. ఇలాంటి సిడితల వీరగల్లులు తెలంగాణాలో పదిలోపుగనే లభించాయి. స్త్రీ సిడితల వీరగల్లులు చొల్లేరు, వనపర్తి గ్రామాలలో దొరికాయి. పురుష సిడితల వీరగల్లులు లింగంపల్లి, ఇప్పుడు రాయపోల్ లలో లభించాయి. శైవభక్తులు ఆత్మబలిదానాలను ధర్మకార్యంగా, శివుని సన్నిధికి చేర్చే తక్షణమార్గంగా ఎంచుకున్నారు. అందుకే ఈ ఆత్మాహుతులు



జరిగాయి. ఆ మధ్య వచ్చిన యుగానికి ఒక్కడు సినిమాలో కూడా ఇలాంటి శిల్పాన్ని పోలిన దృశ్యం ఒకటి మనకు కనిపిస్తుంది. అందులో చోళులు తిరిగి చోళనాడుకు వెళ్ళే సందర్భంలో ఎవరైనా బలిదానం చేయాలి అన్నపుడు ఒక వ్యక్తి తన తల వెంట్రుకలను వెదురుగడకు కట్టి కత్తితో ఇలానేహా నరుక్కొని బలిదానం చేస్తాడు.

# డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ.



తెలంగాణ కెరటం.మందమర్రి టౌన్,జూలై 03: మందమర్రి మండలంలోని ఆదిల్ పేట్ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ అంబేద్కర్ సంఘం ఆదిల్ పేట్ గ్రామానికి వెళ్లి అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాల వేసి సంబరాన్ని జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని అదిరిపెట్ గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి వేల్పుల రవి కి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమరి పట్టణ అంబేద్కర్ సంఘం నాయకులు వీరస్వామి,తుంగ పిండి ఉపేందర్, కనకం రవి,రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలపై పటిష్ట నిఘా





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 3): మాదకద్రవ్యాల పై పటిష్టనిగా ఉంచి మత్తుపదార్థాల నిర్మూలనకే సమిష్టిగా కృషి చేద్దామని అన్ని శాఖల సమిష్టి కృషితోనే మత్తు పదార్థాలను జిల్లాలో సమూలంగా నిర్మూలించగలం. కళాశాలలో నందు, పాఠశాలల నందు యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలి.

జిల్లాలోని ప్రతి ఒక్కరికి మత్తు పదార్థాలు, గంజాయి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలి. వ్యవసాయ అధికారులు మారుమూల గ్రామాలను సైతం తనిఖీ చేసి పంటల వివరాలను నమోదు చేయాలి. జిల్లాలో పూర్తిగా మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకు సాగుతూ వెళ్లాలి

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , . ాదక ద్రవ్యాల రవాణా, అమ్మకాలపై నిఘా పెంచాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తో కలిసి మాదకద్రవ్య నిరోధక సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఎక్సైజ్, విద్యాశాఖ, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్, డి ఎం చ్ ఓ, , అగ్రికల్చరల్, పోలీస్, వివిధ శాఖల అధికారులతో మత్తు పదార్థాల నివారణ, పండించడం, రవాణా పై తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గంజాయి ఉత్పత్తి, రవాణా వినియోగంపై కమిటీ సమావేశ అధికారులు పటిష్ఠ నిఘా పెట్టి నాగర్ కర్నూల్ జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల నందు యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి విద్యార్థులలో మత్తు పదార్థాలపై, వాటి వల్ల కలుగు అనర్థాలపై అవగాహనను కల్పించాలని, ప్రతి ఆంటీ డ్రగ్ కమిటీల నందు పోలీసులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ఐదుగురికి తక్కువ కాకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. గంజాయి నిర్మూలనకై ప్రత్యేకంగా ర్యాలీలు, వ్యాసరచన పోటీలు, నిర్వహిస్తూ అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థుల హాస్టల్లో నందు ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తూ తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. ఎన్జీవోలు, స్వచ్ఛంద సంస్థలను మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాములను చేయాలన్నారు. అత్యధికంగా గంజాయి వినియోగిస్తున్న వారికి డి అడిక్షన్ సెంటర్లకు సిఫారసు చేసి వైద్యం అందించాలన్నారు. సమాజంలో తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి కార్యక్రమాలపై, వారి దినసరి చర్య పై పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ.... గంజాయి అక్రమ రవాణా అరికట్టడానికి పోలీస్ యంత్రాంగం పటిష్ఠ ఏర్పాట్లు నిర్వహిస్తోందన్నారు. జిల్లాలోకి ప్రవేశించే ప్రధాన ప్రాంతాలు, చెక్ పోస్టుల వద్ద 24 గంటలు నిఘా ఏర్పాటు చేశామన్నారు..

సమాజంలో మరియు విద్యా సంస్థల నందు, మత్తు పదార్థాలపై ఎటువంటి సమాచారం ఉన్న పోలీసు అధికారులకు సూచించాలని తెలిపారు. గ్రామాలను గంజాయి విక్రయదారుల ఆశలో పడి రైతులు గంజాయిని పండించినట్లయితే, కేసులలో కూడా నమోదు చేయబడతాయని తెలియజేశారు.,చిన్న మొత్తంలో పట్టణంలోకి గంజాయిని తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు, వాటిని అడ్డుకు కునేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహిస్తూ అడ్డుకుంటుందని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి రైతులకు చైతన్య పరిచయం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖాధికారి రోహిత్ గోపిడి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ లాల్, జిల్లా ఎక్సైజ్ అధికారిని, ఇతర పోలీసు, విద్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్న చదువు చెప్పే పంతులు లేరు.

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండలంలోని క్యాంపు రాయవరం లో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు ఉన్న పాఠాలు బోధించే బడి పంతులు లేకపోవడం దుర్మార్గమని వెంటనే ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం ధర్మానాయక్ జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం క్యాంపు రాయవరం గ్రామంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి అక్కడ ఉన్న సమస్యలను విద్యార్థులచే తెలుసుకోవడం జరిగింది. 100 మంది విద్యార్థులు ఉంటే బోధించే పంతులు ముగ్గురు ఉండడం వల్ల విద్యార్థులకు ఎట్లా న్యాయం జరుగుతుందని ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించారు. ఒక క్లాసుకు ఆరు సబ్జెక్టులు ఉంటే ఒకటో తరగతి నుంచి 8వ తరగతి వరకు మూడు ముగ్గురు ఉపాధ్యాయులు ఎలా న్యాయం చేయగలుగుతారని వారు అన్నారు ఇప్పటికైనా గిరిజన అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి అక్కడ ఖాళీ ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. స్కూల్లో తెరిచి 20 రోజులు కావస్తున్న ఇప్పటివరకు స్కూల్ డ్రెస్సులు నోటు పుస్తకాలు మౌలిక సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఇప్పటికైనా నోటి పుస్తకాలు వెంటనే పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని అధికారులను వారు కోరారు. గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు ఫ్యాన్లు లేవని ఉన్న రూములకు కిటికీలు లేవని వర్షాకాలంలో రూములోకి కిటికీల నుంచి వర్షం వస్తుందని, చలికాలంలో విద్యార్థులు చలితో వణికి పోవాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రతి రూములో ఫ్యాన్లు కిటికీలు బిగించాలని కోరారు. వారం రోజులలో విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గిరిజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులచే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.

# ట్రాఫిక్ కానిస్టేబుల్ సస్పెండ్

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి జూలై 3: పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా క్రమశిక్షణ రాహిత్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ మహమ్మద్ ముస్తఫా ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ ముస్తఫా, కానిస్టేబుల్ క్రమశిక్షణ రాహిత్యంగా, పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా నిర్లక్ష్యంగా వ్యవహారించినందుకు ఈరోజు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన పోలీస్ కమిషనర్ మేడమ్ సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేసే అధికారులు, సిబ్బంది క్రమశిక్షణ రాహిత్యంగా, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన, పోలీస్ వ్యవస్థ ప్రతిష్ట కి భంగం కలిగే విధంగా ఎవ్వరు ప్రవర్తించిన ఉపేక్షించేది లేదని శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అన్ఎకాడమీలో మరోసారి ఉద్యోగుల తొలగింపు

ఎడ్టెక్ సంస్థ అన్ఎకాడమీ మరోసారి ఉద్యోగులను తొలగించింది. అన్ని విభాగాల నుండి సుమారు 250 మందిని తొలగించినట్లు బుధవారం నివేదికలు వెల్లడించాయి. వీరిలో సేల్స్కి చెందిన 150 మంది కూడా ఉన్నారు. ఈ సంస్థ 2022లో సుమారు 2,000 మంది ఉద్యోగులను తొలగించిన సంగతి తెలిసిందే. మరో ఆన్లైన్ సంస్థతో విలీనం కానుండటంతో ఈ తొలగింపులు చేపట్టినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న అధికారి ఒకరు తెలిపారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net